

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ | సంపుటి : 01 | సంచిక : 300 | బుధవారం, నవంబర్ 18 2026 , | పేజీలు - 8 | వెల : 2/- | epaper.jordar.com

మానకొండూర్ సొసెటీలో అవకతవకలపై జిల్లా సహకార అధికారి సీరియస్

- వివరణ ఇవ్వాలని సెక్రటరీకి నోటీసులు జారీ
- (సొసైటీ మాజీ అధ్యక్షుడు రామిడి తిరుపతి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం)

కరీంనగర్ (జోర్దార్ ప్రతినిధి):
మానకొండూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) కార్యకలాపాలలో అవినీతి, అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై జిల్లా సహకార అధికారి (డి.సి.ఓ.) తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సొసైటీ సెక్రటరీకి అధికారికంగా షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సొసైటీ మాజీ అధ్యక్షుడు, సదాశివపల్లికి చెందిన రామిడి తిరుపతి ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదుతో విచారణ:
మానకొండూర్ సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై తాను గత సెప్టెంబర్ 28న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్‌కు ఐదు ప్రధాన అంశాలపై ఫిర్యాదు చేసినట్లు రామిడి తిరుపతి పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కరీంనగర్ డి.సి.ఓ. కార్యాలయపు ఎస్.ఐ/ఎఫ్ కె. రవికుమార్ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అక్టోబర్ 24న సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించారని ఆయన వివరించారు.

విచారణలో వెలుగుచూసిన అంశాలు:
అనుమతి లేకుండా పనులు: జిల్లా సహకార అధికారి ముందస్తు అనుమతి తీసుకోకుండానే, పి.ఐ.సి కమిటీ తీర్మానం ద్వారా ఈ. అవినాష్ అనే వ్యక్తితో కాంట్రాక్ట్ కుదుర్చుకుని పెయింటింగ్ మరియు పీఓపీ పనులు పూర్తి చేసినట్లు విచారణలో తేలింది.భారీగా బకాయిలు: శ్రీలక్ష్మి ట్రేడింగ్ కంపెనీకి సొసైటీ తరఫున రూ. 37,84,991.00 (ముప్పై ఏడు లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఒక్క రూపాయలు) బకాయి చెల్లించాల్సి ఉందని నివేదికలో వెల్లడైంది.

అధికారుల ఆదేశాలు:
విచారణ నివేదిక ఆధారంగా జిల్లా సహకార అధికారి సొసైటీ సెక్రటరీకి కీలక ఆదేశాలు జారీ చేశారని తిరుపతి తెలిపారు.



శ్రీలక్ష్మి ట్రేడింగ్ కంపెనీకి చెల్లించాల్సిన రూ. 37,84,991/- బకాయి మొత్తాన్ని తక్షణమే చెల్లించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అలాగే, ముందస్తు అనుమతి లేకుండా చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి వివరణతో పాటు, చెల్లింపులకు సంబంధించిన తగిన రసీదులతో ఈ నెల 21న (21.11.2026) మధ్యాహ్నం 4:00 గంటలకు కరీంనగర్ జిల్లా సహకార అధికారి కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసులో స్పష్టం చేసినట్లు రామిడి తిరుపతి వెల్లడించారు. సొసైటీ నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

బండపల్లి బడిలో పంతుళ్ల గలాటా..
పోలీసులకు పరస్పర ఫిర్యాదులు!

సీనియార్టీ వివాదంతో ఏడాదిగా రగడ.. చివరకు చేయి చేసుకునే వరకు వెళ్లిన గొడవ



చందుర్తి జోర్దార్ ప్రతినిధి
భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే పాఠశాల ప్రాంగణంలో పరస్పరం ఘర్షణకు దిగడం చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులు వ్యక్తిగత వివాదాలతో రోడ్డెక్కడం విమర్శలకు తావిస్తోంది. చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, సీనియర్ ఉపాధ్యాయుడి మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదం శుక్రవారం తీవ్ర ఘర్షణకు దారితీసింది.
సీనియర్ ఉపాధ్యాయుడిని కాదని జూనియర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నారనే అంశం ఏడాదికాలంగా ఇద్దరి మధ్య వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఈ విషయంలో పలుమార్లు విభేదాలు తలెత్తినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు మరింత పెరిగినట్లు సమాచారం. ఈ క్రమంలో శుక్రవారం వివాదం ముదిరి ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడంతో పాఠశాలలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
ఘటనపై ఇరువర్గాలు పోలీసులకు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై రమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య ఇలాంటి ఘర్షణలు చోటుచేసుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని, పాఠశాలలో ప్రశాంతమైన విద్యావాతావరణం నెలకొల్పాలని కోరుతున్నారు.

లంచం లేనిదే పోలీస్ స్టేషన్లో పని కాదు!

హైదరాబాద్, నవంబర్ 17:



పోలీస్ శాఖలో అవినీతి గురించి అంతా బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. ఇటీవల ఏసీబీ దాడులు పెంచి ఎందరో అధికారులను పట్టుకున్నారు. అయినప్పటికీ పోలీస్ శాఖలో లంచాల గోల ఆగడం లేదు. లంచాలు తీసుకోవడం వారిలో చాలామందికి ఓ వ్యసనంగా మారింది. ఎఫ్?ఐఆర్? రాసేందుకు లంచం, కేసును దర్యాప్తు చేసేందుకు లంచం ఇలా సామాన్యుల దగ్గర నుంచి ఎంతోకొంత లాగుతూనే ఉన్నారు. ఇక కొంతమంది పోలీసులు రాజకీయ నాయకులకు తొత్తులుగా మారుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

బయటపడుతున్న కేసులు కొంతే!
ప్రధానంగా ఉమ్మడి మెదక్? జిల్లాలో ఈ కేసులు అధికంగా నమోదవుతున్నాయి. జిల్లా కేంద్రాల్లో ఏవైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలంటే పోలీసులు అనుమతి ఉండాలి. దానికోసమని వెళ్తే కానిస్టేబుళ్ల నుంచి స్టేషన్? అధికారుల వరకు కొంతమొత్తమైన గుంజుతున్నారు. ఇదంతా తెలిసినా పోలీసులపై భయంతో ఫిర్యాదు చేసేందుకు ఎవరూ బయటకు రావట్లేదు. దీంతో ఇలాంటి కేసులు తక్కువగా బయటపడుతున్నాయి.

ఉదాహరణలు ఇవే!
సిద్దిపేటలోని పోలీసు కమిషనరేట్? పరిధిలో పైరవీల ద్వారా కొందరు పోలీసు అధికారులు వస్తున్నారు. వీరంతా అధికంగా వసూళ్లపైనే దృష్టి పెడుతున్నారని సమాచారం. ఈ అధికారులంతా పోస్టింగ్?కు సహకారం చేసిన నాయకులకే సపోర్ట్ చేస్తున్నారని తెలుస్తోంది.
సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్? డివిజన్?లో ఉన్న ఓ పోలీస్ స్టేషన్?లో ఎఫ్?ఐఆర్? నమోదు చేసేందుకు ఓ అధికారి నగదు అడిగినట్లు విమర్శలున్నాయి. ఈ విషయంపై బాధితులు ఉన్నతాధికారులను సంప్రదించిన తరువాతే కేసు నమోదు చేస్తున్నారు. కానీ నిర్దేశించిన సెక్షన్లు కాకుండా నామమాత్రపు సెక్షన్లు పెట్టి కేసు రికార్డు చేశారు.

యజమానులతో కుమ్మక్కై
పటాన్?చెరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ఓ పోలీసు స్టేషన్? అక్కడి పరిశ్రమల్లో ఏదైనా ప్రమాదం జరిగితే గుట్టుచప్పుడు కాకుండా యజమానులతో కుమ్మక్కయి కేసులు నమోదు చేయడంలేదని తెలుస్తోంది. ఇదే ఠాణా పరిధిలో ఓ భారీ పరిశ్రమలో ప్రమాదం జరిగింది. దాని తర్వాత పరిశ్రమ యజమాని పోలీస్? స్టేషన్?కు వచ్చి ఆఫీసర్?తో దాదాపు 30 నిమిషాల పాటు చర్చించారని సమాచారం. గత నెలలో ఓ ఇనుప వస్తువుల తయారీ పరిశ్రమలో ప్రమాదం జరిగితే దానిని బయటపడకుండా చేశారనే విమర్శలున్నాయి. ఈ విధంగా పోలీసులు యాజమానుల దగ్గర నుంచి ఎంతో కొంత తీసుకుంటున్నారని పలువుకు ఆరోపించారు.

నిఘా విభాగం నివేదిక సిద్ధం
తరచుగా జరుగుతున్న ఈ పరిణామాలను పోలీసు ఉన్నతాధికారులు దృష్టిలోకి తీసుకుని అప్రమత్తమయ్యారు. అధికారుల సాయంతో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు సంబంధించిన కేసులను సేకరించి నివేదికలు తయారు చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులకు ఈ నివేదికలను సమర్పిస్తున్నారు. నిఘావర్గాలు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. లంచాలు తీసుకుంటున్న పోలీసులపై సమగ్రంగా నివేదికలు రూపొందిస్తున్నాయి.

మనకొండూరు మండలంలో జోరుగా నకిలీ పింఛన్ల దందా..
వెంటనే 'థర్డ్ పార్టీ' విచారణ జరపాలి!

కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ ఫలాలను కొందరు అక్రమార్కులు తమ స్వార్థం కోసం భ్రష్టుపట్టిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలోని మనకొండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నకిలీ పింఛన్ల దందా జోరుగా సాగుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి అర్హత లేకున్నా అక్రమ మార్గాల్లో పింఛన్లు పొందేందుకు కొందరు తెరవెనుక నాటకాలు ఆడుతుండటం గ్రామాల్లో చర్చనీయాంశమైంది.

అంగట్లో సరుకులా మారుతున్న దివ్యాంగుల ధ్రువపత్రాలు!
మనకొండూరు మండలంలోని పలు గ్రామాల్లో.. ఎలాంటి అంగవైకల్యం లేని వ్యక్తులు కూడా వేల రూపాయలు వెచ్చించి వైకల్య సర్టిఫికెట్లను బహిరంగంగా కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. వైద్య నిబంధనలను గాలికి వదిలేసి, డబ్బుల ఆశ చూపి వైద్యుల సహకారంతో ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి దివ్యాంగుల కోటాను కొల్లగొడుతున్నారు. దీనివల్ల నిజమైన వికలాంగులకు రావాల్సిన ఆసరా పింఛన్లు అక్రమంగా లబ్ధిపోతున్నారు

భర్తలతో ఉన్నవారూ.. 'ఒంటరి మహిళలు'గా దరఖాస్తులు!
మరోవైపు ఒంటరి మహిళా పింఛన్ల విషయంలోనూ అక్రమాలు శ్రుతిమించుతున్నాయి. భర్తలతో కలిసి సంతోషంగా జీవిస్తున్నప్పటికీ, పింఛన్ డబ్బుల కోసం కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా దరఖాస్తులు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. స్థానిక కార్యదర్శులు, మరికొందరు అధికారుల అండదండలతో పాటు నాయకుల ఒత్తిళ్లతోనే ఈ తప్పుడు సెల్ఫ్ అఫిడవిట్లు సమర్పిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

అధికారుల మౌనం.. ఎవరికి తలొగ్గి?
క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి అర్హులను గుర్తించాల్సిన అధికార యంత్రాంగం, కొద్దిమంది స్వార్థపరుల ఒత్తిళ్లకు తలొగ్గి ఈ అక్రమాలకు మౌనంగా మద్దతు ఇస్తోందనే విమర్శలు వస్తున్నాయి. ప్రజాధనాన్ని దోచుకుంటున్న ఈ దందాలపై తక్షణమే అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



వెంటనే 'థర్డ్ పార్టీ' విచారణ చేపట్టాలి
మనకొండూరు మండలంలో జరుగుతున్న ఈ నకిలీ పింఛన్ల పర్వంపై స్థానిక యంత్రాంగం విచారణ జరిపితే వాస్తవాలు బయటికి రావని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి, ప్రభుత్వం లేదా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమగ్రంగా 'థర్డ్ పార్టీ' ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని వివిధ గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ అక్రమాలకు కారణమైన నకిలీ లబ్ధిదారులు, వారికి సహకరిస్తున్న వైద్యులు, అధికారులు మరియు నాయకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సంపాదకీయం

డిజిటల్ మృగాళ్లపై ఉక్కుపాదం మోపాలి!

● మహిళల ఆత్మగౌరవంపై సామాజిక మాధ్యమాల్లో దాడులు.. ఏఐతో అసభ్య చిత్రాల సృష్టి ● కఠిన చట్టాలు, వేగవంతమైన చర్యలతోనే సైబర్ వేధింపులకు అడ్డుకట్ట



సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచం అరచేతిలోకి వచ్చేసింది. సమాచార మార్పిడి నుంచి విద్య, వైద్యం, వ్యాపారం వరకు ప్రతి రంగంలో అంతర్జాలం కీలక పాత్ర పోషిస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) రాకతో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అయితే ఈ సాంకేతిక అభివృద్ధి కొందరు దుర్మార్గులకు మహిళలను వేధించే ఆయుధంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేయడం, వారి చిత్రాలను మార్ఫింగ్ చేయడం, ఏఐ సాయంతో నకిలీ అశ్లీల దృశ్యాలు సృష్టించి ప్రచారం చేయడం వంటి వికృత చర్యలు పెరుగుతున్నాయి. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ఈ డిజిటల్ మృగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైంది. **అభిప్రాయ భేదాలకు బూతులే సమాధానమా?** ఇటీవల తెలంగాణ జానపద గాయని మధుప్రియ, యాంకర్ శివజ్యోతిపై రాజ్ బోడా అనే యూట్యూబర్ చేసిన అసభ్య వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. మహిళా కళాకారిణులను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జానపద కళాకారుల వర్గాలు తీవ్రంగా స్పందించాయి. నవంబర్ 12న సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఒక కళాకారిణి పాడిన పాట నచ్చకపోతే విమర్శించవచ్చు. ఆమె రాజకీయ అభిప్రాయాలతో విభేదించవచ్చు. కానీ వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబ సభ్యులను ప్రస్తావిస్తూ అసభ్యంగా దూషించడం ఎంతవరకు సమంజసం? ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుంది. అదే సమయంలో ఇతరుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. విమర్శకు విమర్శతో సమాధానం చెప్పాలి. వాదనకు వాదనతో ఎదుర్కోవాలి. అంతేకానీ మహిళల వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ బూతు పదజాలంతో దాడి చేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు తమకు నచ్చని అభిప్రాయాలను వ్యక్తం చేసిన మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. వారి ఫొటోలు, కుటుంబ వివరాలు సేకరించి అవమానించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి ధోరణి వ్యక్తిగత స్వేచ్ఛకు గొడ్డలిపెట్టుగా మారుతోంది. **ఏఐతో అశ్లీల చిత్రాలు.. ప్రమాదకర పరిణామం** కృత్రిమ మేధ సాంకేతికత అందుబాటులోకి రావడంతో డిజిటల్ వేధింపులు మరింత ప్రమాదకరంగా మారాయి. ఇతరుల ముఖాలను ఉపయోగించి వారు చేయని పనులను చేసినట్లుగా చూపించే నకిలీ వీడియోలు, చిత్రాలను సృష్టించడం సులభమైంది. ముఖ్యంగా మహిళల ఫొటోలను ఉపయోగించి అసభ్యకర దృశ్యాలను రూపొందించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల బాధితులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. వారి కుటుంబాలు, వ్యక్తిగత జీవితాలు కూడా ప్రభావితమవుతున్నాయి. 2023 నవంబర్‌లో నటి రష్మిక మందన్న ముఖాన్ని మరో మహిళ వీడియోకు జోడించి రూపొందించిన డీప్‌ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. ఇటీవల నటి జాన్వీ కపూర్‌ను అసభ్యంగా చూపించేలా ఏఐతో రూపొందించిన వీడియో ప్రచారంలోకి రావడం మరోసారి తీవ్ర ఆందోళన కలిగించింది. దీనిపై పలువురు సినీ ప్రముఖులు స్పందించారు. అనుష్క శెట్టి, కీర్తి సురేష్, శ్రియ శరణ్ తదితర నటీమణుల చిత్రాలను కూడా మార్ఫింగ్ చేసి అసభ్యంగా ఉపయోగిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఒక మహిళ సినిమా రంగంలో పనిచేస్తున్నా, బహిరంగంగా కనిపిస్తున్నా, సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉన్నా ఆమె వ్యక్తిగత జీవితంపై ఇతరులకు ఎలాంటి అధికారం లభించదు. ఒకరి రూపాన్ని, గొంతును, చిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఉపయోగించి అశ్లీల కంటెంట్ సృష్టించడం సృజనాత్మకత కాదు. అది వ్యక్తిగత గోప్యత, ఆత్మగౌరవంపై దాడి. ఏఐ సాంకేతికతను అభివృద్ధికి ఉపయోగించాల్సింది పోయి ఇతరులను అవమానించేందుకు వినియోగించడం సమాజానికి ప్రమాదకరం. **పార్లమెంటరీ నివేదికలో ఆందోళనకర అంశాలు** దేశంలో మహిళలు, పిల్లలపై జరుగుతున్న సైబర్ నేరాల తీవ్రతను పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ నివేదిక స్పష్టం చేసింది. 2026 మార్చి 23న సమర్పించిన నివేదిక ప్రకారం, జాతీయ నేర గణాంకాల సంస్థ వివరాల మేరకు 2017 నుంచి 2022 మధ్య మహిళలపై సైబర్ నేరాలు సుమారు 239 శాతం పెరిగాయి. 2019 నుంచి 2025 ఏప్రిల్ వరకు మహిళలు, పిల్లలకు సంబంధించిన 2.48 లక్షలకు పైగా ఫిర్యాదులు జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదుల పోర్టల్‌కు అందాయి. ఈ గణాంకాలు దేశంలో డిజిటల్ వేధింపులు ఏ స్థాయిలో పెరుగుతున్నాయో తెలియజేస్తున్నాయి. పరువు పోతుందనే భయం, కుటుంబ సభ్యుల ఒత్తిడి, సమాజంలో అవమానానికి గురవుతామనే ఆందోళనతో అనేకమంది బాధితులు పోలీసులను ఆశ్రయించడం లేదు. కొందరు తమపై జరిగిన వేధింపులను బయటకు చెప్పుకోలేక మౌనంగా బాధపడుతున్నారు. ఈ పరిస్థితి నేరగాళ్లకు మరింత ధైర్యాన్ని ఇస్తోంది. ఆన్‌లైన్‌లో వెంటాడటం, నకిలీ ఖాతాలతో వేధించడం, వ్యక్తిగత చిత్రాలను బయటపెడతామని బెదిరించి డబ్బులు లేదా ఇతర ప్రయోజనాలు పొందడం వంటి నేరాలు పెరుగుతున్నాయి. మరోవైపు పోలీసు శాఖల్లో సాంకేతిక నిపుణుల కొరత, డిజిటల్ ఫోరెన్సిక్ సదుపాయాల లోపం, దర్యాప్తులో జాప్యం బాధితులకు న్యాయం అందడంలో అడ్డంకులుగా మారుతున్నాయి. **చట్టాలున్నా అమలులోనే అసలు సమస్య** మహిళలపై సైబర్ వేధింపులను అరికట్టేందుకు దేశంలో చట్టాలు ఉన్నాయి. భారతీయ న్యాయ సంహితలోని 75, 77, 78, 79 సెక్షన్లు, సమాచార సాంకేతిక చట్టంలోని 66ఇ, 67, 67ఎ సెక్షన్లు నేర స్వభావాన్ని బట్టి వర్తిస్తాయి. పిల్లలకు సంబంధించిన లైంగిక కంటెంట్ విషయంలో పోక్సో చట్టం, ఐటీ చట్టంలోని 67బి సెక్షన్ కింద చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే చట్టాలు ఉండటం మాత్రమే సరిపోదు. వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించాలి. డిజిటల్ ఆధారాలు చెరిపివేయకముందే వాటిని సేకరించాలి. నకిలీ ఖాతాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. కేసుల దర్యాప్తులో అనవసర జాప్యం లేకుండా చూడాలి. బాధిత మహిళలనే అనుమానిస్తూ ప్రశ్నించడం, వారి వ్యక్తిగత జీవితాన్ని బహిర్గతం చేయడం వంటి చర్యలకు తావివ్వకూడదు. సామాజిక మాధ్యమాల సంస్థల బాధ్యత కూడా తక్కువేమీ కాదు. మహిళలపై అసభ్యకర పోస్టులు, నకిలీ చిత్రాలు, వీడియోలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి వాటిని తొలగించాలి. నేరానికి పాల్పడిన ఖాతాలను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. బాధితుల ఫిర్యాదులను పట్టించుకోకుండా కాలయాపన చేసే సంస్థలపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. **రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరి వీడాలి** మహిళలపై సామాజిక మాధ్యమాల్లో దాడులు జరిగినప్పుడు రాజకీయ పార్టీలు తమకు అనుకూలమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం సరికాదు. అధికార పక్షానికి చెందిన మహిళలైనా, ప్రతిపక్షాలకు చెందిన మహిళలైనా ఒకే విధమైన గౌరవం, రక్షణ లభించాలి. తమ పార్టీ సామాజిక మాధ్యమ విభాగాల్లో మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసే వారిపై పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలను ప్రోత్సహించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.

యూపీలో అధికారం కోసం పార్టీల అంతర్గత పోరు!

- కూటమి ఐక్యతకు సీట్ల పంచాయితీ అడ్డంకి.. బీజేపీకి మూడోసారి అధికారం దక్కేనా?



ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. మరో మూడు, నాలుగు నెలల్లో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అయితే ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సిన పార్టీలే ప్రస్తుతం అంతర్గత విభేదాలు, నాయకత్వ సమస్యలు, సీట్ల పంపకాల వివాదాలతో సతమతమవుతున్నాయి. ఈ పరిణామాలు ఆయా పార్టీల విజయావకాశాలపై ప్రభావం చూపే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే ఉత్తరప్రదేశ్‌లో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తుండగా, ఆ పార్టీకి గట్టి పోటీ ఇవ్వాలని సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ సిద్ధమవుతున్నాయి. **బీజేపీలో అంతర్గత అసంతృప్తి** ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి అధికారం నిలబెట్టుకోవడం అత్యంత కీలకంగా మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న కమలదళానికి రాజకీయంగా బలాన్ని అందించే రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్‌ది ప్రత్యేక స్థానం. అందుకే ఈ ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం పార్టీ అగ్రనేతలు ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలో తరచూ పర్యటిస్తూ రాజకీయ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. పార్టీ బలాలు, బలహీనతలను అంచనా వేసేందుకు రెండు రోజుల పాటు మేధోమథన సమావేశాలను కూడా నిర్వహిస్తోంది. అయితే బీజేపీకి బయట నుంచి ఎదురయ్యే సవాళ్ల కంటే పార్టీలోని అంతర్గత సమస్యలే ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య సమన్వయం సరిగా లేకపోవడం పార్టీకి నష్టం కలిగించింది. ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో సమన్వయాన్ని బలోపేతం చేయాలని ప్రయత్నిస్తోంది. పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంపై దృష్టి సారించింది. మరోవైపు పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న పాత కార్యకర్తలను పక్కనపెట్టి కొత్తవారికి ప్రాధాన్యత ఇస్తున్నారనే అసంతృప్తి పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో నిర్లిప్తత, అలసత్వం కనిపిస్తున్నాయి. స్థానిక నాయకుల మధ్య విభేదాలు కూడా పార్టీకి ఇబ్బందిగా మారుతున్నాయి. ఎన్నికల సమయంలో కార్యకర్తలే పార్టీకి ప్రధాన బలంగా ఉంటారు. అలాంటి కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగితే ప్రచారం నుంచి పోలింగ్ వరకు ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఈ సమస్యలను సకాలంలో పరిష్కరించుకోవడం బీజేపీ ముందున్న ప్రధాన సవాలు. **సమాజ్‌వాదీ పార్టీకి కొత్త ఉత్సాహం** ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికల ఫలితాలు సమాజ్‌వాదీ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. మొత్తం 11 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆరు స్థానాలు గెలుచుకోగా, సమాజ్‌వాదీ పార్టీ ఐదు స్థానాలను దక్కించుకుంది. ఈ ఫలితాలు రాష్ట్రంలో ప్రతిపక్షానికి ఇంకా బలమైన ఓటు బ్యాంకు ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, దళితులు, మైనార్టీలను కలుపుకొని సామాజిక సమీకరణాలను బలోపేతం చేయడంలో సమాజ్‌వాదీ పార్టీ చేస్తున్న ప్రయత్నాలు ఆ పార్టీకి కలిసివచ్చే అంశాలుగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీకి ప్రధాన ప్రత్యర్థిగా సమాజ్‌వాదీ పార్టీ కొనసాగుతోంది. గత ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఆ పార్టీకి కాంగ్రెస్ కంటే మెరుగైన ప్రజాదరణ ఉన్నట్లు స్పష్టమవుతోంది. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ 347 స్థానాల్లో పోటీ చేసి 111 స్థానాలను గెలుచుకుంది. సుమారు 32 శాతం ఓట్లను సాధించింది. ఈ బలాన్ని మరింత పెంచుకుని అధికారాన్ని కైవసం చేసుకోవాలని ఆ పార్టీ నాయకత్వం భావిస్తోంది. అయితే మిత్రపక్షమైన కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల విషయంలో ఏర్పడుతున్న విభేదాలు సమాజ్‌వాదీ పార్టీకి కొత్త తలనొప్పిగా మారాయి. **కాంగ్రెస్ అత్యాశ కూటమికి ఇబ్బందా?** బీజేపీని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలు ఏకతాటిపైకి రావాల్సిన సమయంలో కాంగ్రెస్ వ్యవహారశైలి చర్చనీయాంశంగా మారుతోంది. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 403 అసెంబ్లీ స్థానాలు ఉండగా, వాటిలో 189 నుంచి 200 స్థానాల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే గత ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన ఫలితాలను పరిశీలిస్తే ఈ డిమాండ్ వాస్తవ పరిస్థితులకు దూరంగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 399 స్థానాల్లో పోటీ చేసి కేవలం 2.33 శాతం ఓట్లను మాత్రమే సాధించింది. రెండు స్థానాలకే పరిమితమైంది. అదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ 111 స్థానాలను గెలుచుకుని 32 శాతం ఓట్లను సాధించింది. ఈ నేపథ్యంలో కూటమిలో ఎక్కువ స్థానాల కోసం కాంగ్రెస్ పట్టుబట్టడం రాజకీయంగా ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని, యువత సమస్యలు, ప్రజాస్వామ్య పరిరక్షణ అంశాలపై తాము చేస్తున్న పోరాటం ప్రజల్లో తమకు ఆదరణ పెంచుతోందని కాంగ్రెస్ భావిస్తోంది. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో గతంలో కోల్పోయిన రాజకీయ ప్రాబల్యాన్ని తిరిగి సాధించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. ఈ ప్రయత్నంలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని కోరుతోంది. కానీ రాష్ట్రవ్యాప్తంగా బలమైన పార్టీ నిర్మాణం లేకపోవడం కాంగ్రెస్‌కు ప్రధాన బలహీనతగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణం బలంగా లేకుండా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవచ్చు.

పాఠాలు చెప్పాల్సిన గురువుల మధ్య పదవుల పంచాయతీ!

■ సీనియార్టీ వివాదంతో ఏడాదిగా రగడ.. ఇన్‌చార్జి బాధ్యతలు, ఈఎల్ సీల చుట్టూ వివాదం

■ హెచ్ఎంపై సీనియర్ ఉపాధ్యాయుడి ఆరోపణలు.. విధుల నిర్వహణపై హెచ్ఎం ఎదురుదాడి

■ అధికారుల విచారణతోనే వివాదానికి తెరపడేనా?



చందుర్తి జోర్దార్ ప్రతినిధి

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే పరస్పర ఆరోపణలు, ఆధిపత్య పోరుతో వివాదాల్లో చిక్కుకోవడం చర్చనీయాంశంగా మారింది. పాఠశాలలో సీనియార్టీ ప్రకారం ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించలేదనే అంశం ఉపాధ్యాయుల మధ్య విభేదాలకు కారణమైంది. చందుర్తి మండలం బండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడాదికాలంగా కొనసాగుతున్న ఈ వివాదం విద్యార్థుల్లోనూ ఆందోళనకు కారణమవుతోంది. పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న రామచంద్రం తనకు మొదటి సీనియార్టీ ఉన్నప్పటికీ, తనను కాదని రెండో సీనియర్ ఉపాధ్యాయుడైన భూపతికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తున్నారని ఆరోపించారు. గతంలో కొన్ని నెలలపాటు తనకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారని, ఆ సమయంలో వివిధ బిల్లులు, పాఠశాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రధానోపాధ్యాయుడు ఆనందరెడ్డిని ప్రశ్నించడంతో తనపై కక్ష సాధింపు చర్యలు మొదలయ్యాయని వాపోయారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తనను ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పించారని పేర్కొన్నారు. గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స జరిగినప్పటికీ, ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విధులకు హాజరవుతున్నానని రామచంద్రం తెలిపారు. చిన్నచిన్న కారణాలను పెద్దవిగా చూపుతూ తనను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 1వ తేదీన ఉదయం పాఠశాలకు కొంత ఆలస్యంగా వచ్చినందుకు ఆగ్రహంతో మధ్యాహ్నం కూడా గైర్హాజరుగా నమోదు చేశారని పేర్కొన్నారు. 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి 24 రోజుల సంపా దిత సెలవుల (ఈఎల్ సీలు) కోసం తన పేరును ప్రతిపాదించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు సంబం ధించిన వివిధ సమాచారాల కోసం ప్రధానోపాధ్యాయుడికి ఫోన్ చేయగా తన నంబర్‌ను బ్లాక్ చేశారని ఆరోపించారు.

ఈఎల్ సీల కోసమే వివాదమా?

పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి తర్వాత సీనియర్ ఉపాధ్యాయుడికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించే అంశం ప్రస్తుతం వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించిన ఉపాధ్యాయులకు అదనంగా 24 రోజుల సంపాదిత సెలవులు (ఈఎల్ సీలు) కల్పించే అంశం కూడా చర్చనీయాంశంగా ఉంది. ఈ ప్రయోజనాల విషయంలోనే సీనియర్, జూనియర్ ఉపాధ్యాయుల మధ్య విభేదాలు తలెత్తాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పాఠశాల నిర్వహణ బిల్లుల విషయంలోనూ ఉపాధ్యాయుల మధ్య విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఆరోపణలను ఖండించిన ప్రధానోపాధ్యాయుడు

ఈ వ్యవహారంపై ప్రధానోపాధ్యాయుడు ఆనందరెడ్డిని వివరణ కోరగా.. గతంలో రామచంద్రంకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించానని, అయితే ఆయన విధులను సక్రమంగా నిర్వర్తిం చలేదని తెలిపారు. తనకు తానే సీఎల్‌లు నమోదు చేసుకోవడం, సబ్‌స్టిట్యూట్ తరగతులకు హాజరుకాకపోవడం, అనుమతి లేకుండా పాఠశాల నుంచి వెళ్లిపోవడం, మూవ్‌మెంట్, హాజరు రిజిస్టర్లలో స్వయంగా హాజరు నమోదు చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. పలుమార్లు మెమోలు జారీ చేసినప్పటికీ సమాధానం ఇవ్వలేదని, అసభ్య పదజాలంతో వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై గతంలోనే జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

విద్యాశాఖ విచారణ చేపట్టాలి

ఒకవైపు సీనియార్టీకి అన్యాయం జరిగిందని సీనియర్ ఉపాధ్యాయుడి ఆరోపణలు, మరోవైపు విధుల నిర్వహణలో లోపాలున్నాయంటూ ప్రధానోపాధ్యాయుడి ప్రత్యారోపణలతో పాఠశాలలో వివాదం కొనసాగుతోంది. ఇరు వర్గాల ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు సంబంధిత విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు. హాజరు రిజిస్టర్లు, మెమోలు, పాఠశాల నిర్వహణ బిల్లులు, ఇన్‌చార్జి బాధ్యతల అప్పగింతకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సమగ్ర విచారణ జరపాలని సూచిస్తున్నారు. ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న విభేదాలకు ముగింపు పలికి, విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రెస్ క్లబ్ అభివృద్ధి పనులకు కలెక్టర్ భూమిపూజ

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ పట్టణం లోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. క్లబ్‌లో కాంపౌండ్ వాల్, ఫ్లోరింగ్, టాయిలెట్లు తదితర అభివృద్ధి పనుల కోసం రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్‌లో అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షి షా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.



చేయూత ప్రొసీడింగ్‌ల పంపిణీలో ఘర్షణ

బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా బెల మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన చేయూత ప్రొసీడింగ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బేలోడ గ్రామపంచాయతీ పరిధిలోని పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేస్తున్న సమయంలో ఫోటో దిగే విషయంలో బీజేపీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఉపసర్పంచ్ మధ్య వివాదం తలెత్తింది. ఈ వివాదం కాస్తా ఘర్షణకు దారితీసి ఇరువర్గాలు పిడిగుద్దులు గుద్దుకోవడంతో కార్యక్రమ ప్రాంగణంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది.



ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా జర్నలిస్ట్ బేత రమేష్ ఎన్నిక

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-హెచ్ 143)కు జాతీయ స్థాయిలో మరో గుర్తింపు లభించింది. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) అనుబంధ సంస్థగా కొనసాగుతున్న టీయూడబ్ల్యూజే-హెచ్ 143 తరపున నిర్వహించిన ఐజెయు జాతీయ కౌన్సిల్ ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జర్నలిస్ట్ నాయకుడు, యూనియన్ అధ్యక్షుడు బేత రమేష్ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ పరిణామంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జర్నలిస్ట్ వర్గాలలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రతిపాదన మేరకు బేత రమేష్‌కు ఈ అవకాశం దక్కింది. జర్నలిస్టు సంఘంలో ఆయన నిర్వహిస్తున్న బాధ్యతలు, యూనియన్ కార్యకలాపాల్లో ఆయన భాగస్వామ్యం నేపథ్యంలో జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



బేత రమేష్ ప్రస్తుతం ఆదిలాబాద్, నిర్మల్ ఉమ్మడి జిల్లాల యూనియన్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జర్నలిస్టుల సమస్యలు, వృత్తిపరమైన ఇబ్బందులు, హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై యూనియన్ వేదికగా తన వంతు కృషి చేస్తున్నారు. తాజాగా ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావడంతో ఆయన బాధ్యతలు మరింత పెరిగామని జర్నలిస్ట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం బలపరిచిన అభ్యర్థుల ప్రకటన

- అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి
- మేకల నాగేశ్వరరావు

చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ ప్రతినిధి:పోలవరం జిల్లా కూనవరం మండలంలోని మార్తా శ్రీరామమూర్తి భవనంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కూనవరం మండలంలోని ఐదు పంచాయతీల్లో సీపీఎం పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను మండల కమిటీ ఆమోదంతో ప్రకటించినట్లు తెలిపారు.

ఐదు పంచాయతీల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి మండల నాయకత్వం, శాఖ కార్యదర్శులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఎం అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, మండల కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాసరావు,తెల్లం తమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెత్తకుప్పగా మారిన రాంలీల మైదానం



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:దీపావళి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని రాంలీల మైదానంలో నిర్వహించిన టపాసుల విక్రయాల అనంతరం మైదానం చెత్తకుప్పగా మారింది.

ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, ఇతర వ్యర్థాలు పేరుకు పోయి అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది.

వ్యాపారులు విక్రయాల అనంతరం చెత్తను తొలగించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మైదానాన్ని శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

- రైతులు దళారుల చేతుల్లో మోసపోకండి
- కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

కాజీపేట జోర్దార్ ప్రతినిధి:కడిపికొండలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని,కేంద్రాల్లో గన్నీ సంచులు,తూకం యంత్రాలు,

ఇతర అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

రైతుల సంక్షేమం,వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ రైతులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాజీపేట దర్గా పీఏసీఎస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,44వ డివిజన్ అధ్యక్షుడు జక్కుల సదానందం,45వ డి విజన్ అధ్యక్షుడు కర్ర హరీష్ రెడ్డి, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్,64వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలి



- టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్

హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు,ఉపాధ్యాయులకు పీఆర్సీని వెంటనే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు.మంగళవారం హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట,సుబ్బయ్యపల్లి గురుకుల పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల చెల్లింపులు చేస్తామని హామీ ఇచ్చి 40 నెలలు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ నివేదికను బహిర్గతం చేసి అమలు చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, గురుకులాల్లో కేర్‌టేకర్లు, వార్డెన్లను నియమించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతలు అప్పగించవద్దని డిమాండ్ చేశారు.అలాగే బీసీ గురుకులాల పని వేళలు మార్చాలని,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ సిబ్బందికి కనీస వేతన స్కేల్ అమలు చేయాలని కోరారు.ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే జీవో 25ను రద్దు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ హసన్‌పర్తి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమాదేవి, నరేష్,సీనియర్ నాయకులు వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో గర్భిణికి ప్రసవం పండంటి మగబిడ్డ జననం

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:పురిటినొప్పులతో బాధ పడుతున్న గర్భిణికి 108 అంబులెన్స్‌లోనే సిబ్బంది సురక్షితంగా ప్రసవం చేశారు. ఆదిలాబాద్ రూరల్ మండలం సల్వలగూడ గ్రామానికి చెందిన గిరిజన మహిళ లచ్చు బాయికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గ్రామానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రసవం జరిగింది. లచ్చు బాయి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందని 108 సిబ్బంది గజానన్, సత్యనారాయణ తెలిపారు.



ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు అందించాలి



- చలో మేడారం కార్యక్రమానికి 33 జిల్లాల ఉద్యమకారులకు పిలుపు

రామగిరి జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ ఉద్యమకారులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసి సంక్షేమ ఫలాలు అందించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వాన్ని కోరింది. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సెంటినరీ కాలనీ, రామగిరి మండలంలోని అమరవీరుల స్థూపం ఎదుట నాయకులు చలో మేడారం కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ నెల 22వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు చలో మేడారం కార్యక్రమం కోసం బయలుదేరనున్నట్లు తెలిపారు.తెలంగాణలోని 33 జిల్లాల ఉద్యమకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేస్తున్న కృషి ఫలితంగానే ఉద్యమకారుల గుర్తింపు కోసం కేకే కమిటీ ఏర్పాటు జరిగిందని నాయకులు పేర్కొన్నారు. కమిటీ త్వరగా ప్రభుత్వానికి నివేదిక అందించి ఉద్యమకారులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. గుర్తింపు కార్డులతో పాటు నెలకు రూ.25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని కోరారు.ఉద్యమకారుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా ప్రజా ప్రభుత్వం త్వరిత గతిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఉద్యమకారుల సహనాన్ని పరీక్షించకుండా వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జునుగారి సుధాకర్, ఉద్యమకారులు కొండ సమ్మయ్య, కీర్తి లక్ష్మీనారాయణ, దూత సూర్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా.. ఏంటి ఈ గలీజ్.!?

ఆర్ టి సి కి "మాచన" సూచన

మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌లో పలు ప్లాట్ ఫామ్ ల వద్ద పొగాకు ఉత్పత్తుల ఉమ్మి వల్ల..అత్యంత అసహ్యకర..అపరిశుభ్ర దుస్థితి నెలకొంటోంది. బస్ స్టేషన్‌ను క్లీన్ అండ్ నీట్ బస్ స్టేషన్ అనుకునేశేత కాకున్నా..కనీస పరిశుభ్రత ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్ టి సి అధికారులకు సూచించినట్లు టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత మాచన రఘునందన్. మంగళవారం నాడు ఆయన ఈ మేరకు ఎమ్ జీ బి ఎస్ లో స్టేషన్ మేనేజర్ ను కలిసి పలు ప్లాట్ ఫామ్ ల వద్ద పరిస్థితి దారుణంగా ఉంది అని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఒక వైపు హైదరాబాద్ లో గొప్ప గొప్ప ప్రతిష్టాత్మక సదస్సులు జరుగుతుంటే అతి పెద్ద బస్ స్టేషన్ మాత్రం..పొగాకు ఉత్పత్తుల వినియోగంతో ఉమ్మి తొట్టిలా మారిందని అవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయం లో ఆర్ టి సి సిబ్బంది చేత "సే నో టుబాకో" అండర్ టేకింగ్ తీసుకోవాలని ఆర్ ఎమ్ కు..ఫిర్యాదు/సూచన చేశారు."మరీ విమానాశ్రయం అంత లా.. "వారే వా.?; ఏమి శుభ్రత" అనేంత కాకపోయినా.."ఇంత పెద్ద బస్ స్టేషన్‌లో..

ఏంది ఈ గలీజ్" అని ప్రయాణికులు అసహ్యించుకునే పరిస్థితి నివారించమని ప్రార్థించారు.



జిల్లాలో 14,500 కొత్త పింఛన్లు



- ఒక్క సిరికొండ మండలంలోనే 4,500 మందికి మంజూరు
- కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సుమారు 14,500 కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఇందులో ఒక్క సిరికొండ మండలంలోనే 4,500 మందికి పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు.మారుమూల ప్రాంతాలు, పీవీటీజీ గ్రామాల్లోని దివ్యాంగులకు ప్రత్యేకంగా రిమ్స్ వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన వైద్య ధృవీకరణ పత్రాలు జారీ చేయడంతో పాటు పింఛన్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు



- 12 రకాల పోటీల్లో 150 మంది విద్యార్థుల ప్రతిభాప్రదర్శన

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు జిల్లా పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మంగళవారం ఖిలా వరంగల్ మండలం శంభునిపేటలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు.సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొని 12 రకాల క్రీడల్లో ఉత్సాహంగా తమ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వ పథకాలు, విద్యా సదుపాయాలు అందేలా అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

జిల్లా సమ్మిళిత విద్యా సమన్వయకర్త డాక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సరైన ప్రోత్సాహం అందిస్తే జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు.పోటీల్లో విజేతలకు పతకాలు, మెమెంటోలు, ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రణాళికా సమన్వయకర్త విజయ్ కుమార్,ఎంఈఓ వెంకటయ్య,పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,ప్రధానోపాధ్యాయుడు రఫీక్,ప్రత్యేక విద్యాబోధకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడు దుర్మరణం



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్ఆర్ యూనివర్సిటీ సమీపంలో బైక్‌పై వెళ్తున్న యువకుడిని లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసుల వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన పనుగంటి వినయ్ రెడ్డి (20) ఎల్కతుర్తిలోని ఓ పెట్రోల్ బంక్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మంగళవారం
ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఎస్ఆర్ యూనివర్సిటీ దాటి వెళ్తుండగా,ఎల్కతుర్తి వైపు నుంచి హనుమకొండకు వస్తున్న లారీని అతివేగంగా నడుపుతూ వినయ్ రెడ్డి బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. దీంతో వినయ్ బైక్‌పై నుంచి వెనుక వస్తున్న కారుపై పడిపోయాడు.ఈ ప్రమాదంలో తల,కాళ్లు, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే వినయ్‌ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి పనుగంటి అనూరాధ ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ తెలిపారు.


కాకతీయ కళాశాలలో ఏ ఐ కార్యశాల



హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:హనుమకొండ పట్టణంలోని అటానమస్ కాకతీయ ప్రభుత్వ కళాశాల వాణిజ్య శాస్త్రం మరియు వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం వారిచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై ఒకరోజు కార్యశాల నిర్వహించబడింది. ఏ ఐ యుగంలో వాణిజ్యాన్ని పునర్ నిర్వచించడం – ఫింటెక్ , డిజిటల్ వ్యాపారం మరియు పరిశ్రమల పరివర్తన "అనే అంశముపై కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొపెసర్ గుర్రపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వివిధ యూపీఐ అప్లికేషన్స్ వినియోగం మరియు వస్తు సేవలు పొందడంలో, రోజువారీ జీవనంలో సాంకేతికత వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ నీలిమకంజుల డీన్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ , సిగ్మా యూనివర్సిటీ, వడోదర గుజరాత్ ముఖ్య వక్తగా అంశంపై ప్రసంగించినారు. వ్యాపార ప్రపంచ పరివర్తన అర్థం చేసుకోవడానికి నాలుగు అంశాలుగా అవగాహన చేసుకోవాలన్నారు. వినియోగదారుల మానసిక స్థితి విశ్లేషణ , ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం మరియు పారిశ్రామిక ప్రగతి 4.0, ఫైనాన్షియల్ టెక్నాలజీ వినియోగం, వినియోగదారుల సంతృప్తి మరియు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగము, నైతికత మరియు షష్టేనే బిలిటీ గురించి వివరించారు. వ్యాపార సంస్థలు సాంకేతికతను వినియోగిస్తున్నప్పటికీ పర్యావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ మరియు వ్యాపార నైతికతతో ఉండాలని ప్రొఫెసర్ నీలిమ కంజుల పేర్కొన్నారు.ప్రొఫెసర్ రాజశేఖర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులు నూతన వ్యాపార పోకడలను, పరిశ్రమలో వస్తున్న మార్పులను పరిశీలించాలని తెలియజేశారు. ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఏ. శ్రీనాథ్ మాట్లాడుతూ.. నేటి వ్యాపార ప్రపంచంలో కామర్స్ చదువుకున్న విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు కలవని వాటిని అందిపుచ్చుకోవాలని కోరారు. శ్రీమతి రజనీలత వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. వాణిజ్య శాస్త్రం లో నూతన పోకడల పై కార్యశాల నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాణిజ్య శాస్త్రం విద్యార్థులు ప్రతిరోజు వ్యాపార ప్రపంచంలో వస్తున్న మార్పులను పరిశీలించాలని, వస్తు మార్పిడి విధానం నుండి నేటి వరకు ఆర్టిఐషియల్ ఇంటెలిజెన్స్ వ్యాపార ప్రపంచంలో తనదైన ప్రభావాన్ని చూపిస్తున్న కాలంలో విద్యార్థిని విద్యార్థులకు ఈ అంశంపై కార్యాశాల అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి రజనీలత, ప్రొఫెసర్ రాజశేఖర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్ ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శ్రీనాథ్ , కార్యశాల ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపక బృందం డాక్టర్ శివ నాగ శ్రీను,డాక్టర్ బైరి శ్రీనివాస్ , డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ జి.కే. కుమార్ ,డాక్టర్ నవీన్, వినయ్ కుమార్, డాక్టర్ వందన, డాక్టర్ సునీత, బాలచందర్ ,మాధవ శంకర్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మృత ఉద్యోగుల కుటుంబాలకు

డెత్ రిలీఫ్ చెక్కుల అందజేత



రామగిరి జోర్దార్ ప్రతినిధి:ఇటీవల మరణించిన సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు యూనియన్ నాయకులు, అధికారుల సమక్షంలో డెత్ రిలీఫ్ చెక్కులను అందజేశారు.ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించారు.మరణించిన ఉద్యోగులు బి. నరసింగరావు (జనరల్ అసిస్టెంట్), గుంజపడుగు శంకర్ నారాయణ కుటుంబ సభ్యులకు ఈ చెక్కులను అందజేశారు. ఉద్యోగుల కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భరత్ కుమార్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్,
ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ మంద సురేష్, వెల్ఫేర్ ఆఫీసర్ కళ్యాణ్ మనోహర్, సీనియర్ క్లర్క్ మనోహర్, మృత ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్ బాల్

క్రీడలకు ఎస్సార్ విద్యార్థి



హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:70వ ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19 ఇయర్స్ సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడలు నవంబర్ 6 నుండి 8 వరకు శ్రీ అరబిందో జూనియర్ కళాశాల సైనికపురి సికింద్రాబాద్‌లో నిర్వహించడం జరిగింది. అందులో హనుమకొండ జిల్లా ఎస్సార్ బట్టుపల్లి లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న జట్టి రిషి వర్ధన్ పాల్గొని అద్భుతమైన ఆటను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీకి ఎంపికయ్యారు. రిషి వర్ధన్ నవంబర్ 18 నుండి 22 వరకు చండీగర్ రాష్ట్రంలో జరుగు జాతీయ స్థాయి అండర్ 19 ఇయర్స్ బాలుర సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపిక య్యాడు. బాలుడి తండ్రి జట్టి రాజేశ్వర్ దామెర మండలంలోని పులుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.
జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన జట్టి రిషి వర్ధన్‌ను కళాశాల జోనల్ ఆఫీసర్ బి రమణ రెడ్డి, ప్రిన్సిపాల్ పి.శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.చంద్రశేఖర్ , అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి సాంబశివరావు, కార్యదర్శి తాటేటి.రాజేందర్ , ఉపాధ్యక్షులు సాంబమూర్తి, కోచ్ వినయ్ అభినందించారు

గొబిగుడ్డ మిగిలే పనేనా

పది పన్నెండైతే
ప్రభుత్వానికి ఎంత లాభం
పదకొండు పన్నెండుకు
తొమ్మిది పది కలిపితే
ప్రైవేటుకు ఎంత లాభం

ప్రభుత్వ పాఠశాలలోని 15 మందికి
ఇంటర్ విద్యాసౌకర్యం కల్పిస్తే ఎవరికి లాభం
ప్రైవేట్ బల్లలోని వేలాది విద్యార్థులను
డబుల్ చేస్తే ఎవరికి లాభం

నిన్నటిదాకా
ఇంటర్ ప్రవేట్ లో చదివిస్తే చాలు
డాక్టరో ఇంజనీరు అయిపోవచ్చు
ఇప్పుడు తొమ్మిది నుండే
ఇల్లువాకిలి కాదు
తనువును కూడా కుదవబెడితేనే...
ర్యాంకులు
ఒకటే ఒకటి... రెండు రెండు...

ఓ...ప్రభుత్వమా...
నా ప్రశ్నకు సమాధానం చెప్పు
ఈ పని చేయమన్నది
పోరగాండ్ల అయ్యవ్వల
పోశమ్మ...మైసయ్యల...

- రాపాక శ్రీనివాస్

మెక్సికన్ పరోటా రోల్స్

కావలసిన పదార్థాలు:బ్రకోలీ ముక్కలు: ఒక కప్పు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ, క్యాప్సికం, టమాట ముక్కలు: పావు కప్పు చొప్పున, చీజ్ తురుము: ఒక కప్పు, ఉడికించిన స్వీట్‌కార్న్: రెండు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి:అర టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, నిమ్మరసం: ఒక టేబుల్ స్పూన్, గోధుమపిండి, మైదాపిండి: ఒక కప్పు చొప్పున, నూనె: అర కప్పు.

తయారీ విధానం:ఒక గిన్నెలో మైదాపిండి, గోధుమపిండి, ఒక టేబుల్ స్పూన్ నూనె, కొద్దిగా ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో తగినన్ని నీళ్లు పోసి ముద్దలా కలిపి పావుగంట మూతపెట్టి పక్కనపెట్టాలి. బ్రకోలీ ముక్కల్ని పది నిమిషాల పాటు ఉప్పునీళ్లలో ఉడికించి చిన్నగా తరగాలి.
ఒక గిన్నెలో బ్రకోలీ, టమాట, క్యాప్సికం, ఉల్లిగడ్డ ముక్కలు, చీజ్ తురుము, స్వీట్ కార్న్, కారం, మిరియాల పొడి, ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. స్టవ్ మీద పెనం పెట్టి వేడి చెయ్యాలి. పిండి మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని చపాతీలా ఒత్తి పెనంపై వేసి ఒక నిమిషంపాటు రెండు వైపులా తిప్పుతూ కాల్చుకోవాలి. కాలిన చపాతీ మధ్యలో బ్రకోలీ మిశ్రమం పెట్టి గుండ్రంగా చుట్టి ఒక నిమిషంపాటు మూతపెడితే వేడివేడి మెక్సికన్ పరోటా రోల్స్ సిద్ధం

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగిన దుకాణ

సముదాయాలు,ఇకనుండి మున్సిపాలిటీవే



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:సింగరేణి సంస్థ బెల్లంపల్లిలో ఆవిర్భవించిన నాటి నుండి స్థానిక కార్మికులకు నిత్యవసర వస్తువులను అందించడానికి నిర్మించిన దుకాణ సముదాయాలు సింగరేణి ఆధ్వర్యంలో అద్దెకు పొందిన వ్యాపారులు సేవలను అందించేవారు.
గత దశాబ్ద కాలంగా రోజురోజుకు బెల్లంపల్లి ఏరియాలో బొగ్గు నిక్షేపాలు తగ్గిపోయి, గనులు మూతపడి పోవడంతో స్థానికంగా పవర్ హౌస్, గనులు, మూతపడడంతో దానికి తోడు స్థానిక వ్యాపారస్తులు అన్ని రకాల వస్తువులు దొరికే విధంగా స్వతహాగా దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంతో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణాల గదులను (క్వార్టర్లను) నామినల్ అద్దెకు తీసుకున్న వ్యాపారస్తులు, ఇతరులకు లక్షలాది రూపాయలను డిపాజిట్ గా తీసుకొని, వేలాది రూపాయలకు అద్దెకు ఇస్తూ, లక్షలాది రూపాయలు గడిస్తున్నారనేది జగమెరిగిన సత్యం.
లీజ్ పై కొనసాగిన దుకాణాల క్వార్టర్లను, ఖాళీ స్థలాలను, యాజమాన్యం ప్రభుత్వానికి అప్పగించగా ప్రస్తుతం అవి స్థానిక రెవెన్యూ అధికారులు పరిధిలో కొనసాగుతున్నాయి.
ఇదిలా ఉండగా మున్సిపల్ అధికారులు జిల్లా కలక్టర్కు చేసిన విజ్ఞప్తి మేరకు పురపాలక సంఘానికి ఆదాయాన్ని తెచ్చే విధంగా సింగరేణికి సంబంధించిన షాపులను, మున్సిపాలిటీ అప్పగించాలని చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన కలెక్టర్ స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో సర్వే నిర్వహించి 165 షాపులను మున్సిపాలిటీ అప్పగించేందుకు స్థానిక ఎమ్మార్వో లావుడియా కృష్ణ, సోమవారం తన సిబ్బంది, మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి అప్పగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.
దీనితో నామమాత్రపు అద్దెతో నిర్వహిస్తున్న వ్యాపారులు లక్షలాది రూపాయలకు ఇతరులకు అద్దెకు ఇస్తూ లబ్ధి పొందడం దీనితో చెక్ పడినట్లు అయింది.కొంతమంది వ్యాపారస్తులు క్వార్టర్ల నామరూపాలు లేకుండా తొలగించి పక్క భవనాలు నిర్మించగా, మరికొంతమంది వ్యాపారస్తులు మున్సిపల్ అధికారులను మచ్చిక చేసుకొని, సింగరేణి వ్యాపార క్వార్టర్లను, నిబంధనలకు విరుద్ధంగా వారి పేర్ల మీదికి మార్చుకున్నట్లు సమాచారం.అలాకాకుండా మొత్తం క్వార్టర్లన్నీ వ్యాపార సముదాయాలని మున్సిపల్ అజమాయిసీలోనే అద్దెకు ఇచ్చే విధంగా వేలం పాట నిర్వహించి అద్దెకు ఇవ్వాలని,
వేటికి కేటాయించిన వ్యాపార సముదాయాలను వాటికే ఉపయోగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.
ఏది ఏమైనా ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఈ తతంగానికి ఇప్పటికైనా తెరపడడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు పలు రకాలుగా అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

పేరుకే ధరల బోర్డులు,బియ్యం లేవంటూ

కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు



- **అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలి.**
- **ఎం సి పీఐయు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్.**

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:సామాన్య ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ప్రభుత్వ ఆశయానికి బెల్లంపల్లి పట్టణంలోని కొందరు బియ్యం వ్యాపారులు తూట్లు పొడుస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, ఎంసీపీఐయు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు.
మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు బియ్యం దుకాణాల యజమానులు తమ షాపుల ముందు 'ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించబడును' అంటూ పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేశారనీ, బియ్యం మాత్రం సరఫరా చేయడం లేదని, అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు మాత్రమే బోర్డుల ముందు ఫోటోలకు పోజులిస్తూ నిబంధనలు పాటిస్తున్నట్లు నటిస్తున్నారనీ, వినియోగదారులు బియ్యం కొనుగోలు చేయడానికి దుకాణాలకు వస్తె, లేవంటూ సమాధానాలు చెబుతున్నారని అన్నారు.
ప్రజలు ఎక్కువగా వినియోగించే 'జై శ్రీ రామ్' (జై ఎస్ ఆర్) రకం బియ్యం కావాలని అడిగితే, ఇక్కడ ఆ బియ్యం అందుబాటులో లేవంటూ వ్యాపారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారనీ, గోదాములో నిల్వలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ ధరలకు అమ్మితే లాభాలు తగ్గుతాయనే ఉద్దేశంతో వ్యాపారులు ఈ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని అన్నారు.
ప్రచారం కోసం, అధికారులను మభ్యపెట్టడం కోసమే బోర్డులు పెట్టి ప్రజలను మోసం చేస్తున్న వ్యాపారులపై పౌర సరఫరాల శాఖ,
విజిలెన్స్ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని అన్ని బియ్యం దుకాణాలు, గోదాములపై ఆకస్మిక దాడులు నిర్వహించి అక్రమ నిల్వలను బయటకు తీయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ ధరలకు జై శ్రీ రామ్ బియ్యం అందుబాటులో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో తోగరి రాహుల్, ఆరెపల్లి రమేష్, రాజేష్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట

సీ.పి.ఎస్.ఉద్యోగుల సత్యాగ్రహ దీక్ష



జోర్దార్ ప్రతినిధి- వరంగల్:2023 నవంబర్ 17 కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన "సీ.పీ.ఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓ. పి. ఎస్) అమలు చేస్తాం" అనే హామీని ప్రభుత్వానికి గుర్తు చేస్తూ, ఈరోజు వరంగల్ కలెక్టరేట్ ఎదుట టీ.ఎస్.సీ.పి.ఎస్. ఈ.యూ సంఘ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించడం జరిగింది.
టీ.ఎస్.సీ.పి.ఎస్. ఈ.యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సీతప్రజ్ఞ గారి పిలుపు మేరకు జరిగిన ఈ దీక్షలో జిల్లాలోని వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ చిరకాల ఆకాంక్ష అయిన పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వరంగల్ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి రవీందర్ రెడ్డి గారు డిమాండ్ చేశారు.
ప్రభుత్వానికి 30 సంవత్సరాలు సేవ చేస్తూ పదవీ విరమణ అనంతరం ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందుతూ ఈ తక్కువ మొత్తంతో కుటుంబాన్ని పోషించుకోవడం చాలా కష్టమని తెలియజేశారు ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబ పోషణ వ్యయం పెరిగాయని ఈ తక్కువ పెన్షన్ తో కుటుంబ మరియు వారి ఆరోగ్య ఖర్చులకు కూడా సరిపోవడం లేదని బాధను వ్యక్తం చేశారు ఈమధ్య రిటైర్ అయిన ఒక ఎంపీడీవో గారి నెలసరి పెన్షన్ 8300 రూపాయలుగా ఉన్నాయని వాటితో కుటుంబాన్ని పోషణ కష్టంగా ఉందని గుర్తు చేశారు. కావున ఉద్యోగుల బాధను గుర్తించి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరినారు
ఈ కార్యక్రమంలో కొంపెల్లి రవీందర్ రెడ్డి (వరంగల్ జిల్లా అధ్యక్షుడు),సంఘ రవి (ప్రధాన కార్యదర్శి,లింగమూర్తి (రాష్ట్ర నాయకులు)
,వేము నూరి రాంబాబు (ఎస్టీయు – ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు),నామోజు శ్రీనివాస్(యు టి ఎఫ్ నాయకులు),వీరాచారి (జి టి ఏ నాయకులు),
వేణు (ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్–అసోసియేట్ ప్రెసిడెంట్),ప్రేమలత (మహిళా విభాగం కన్వీనర్),కృష్ణ –బ్లైండ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్ (జిల్లా కోశాధికారి)
దొంతి రఘు (ఉపాధ్యక్షులు)ఖలీల్ (ఉపాధ్యక్షులు) మల్లన్న , సుధాకర్, కృష్ణ, అక్బర్, కృష్ణవేణి, ఉమా కుమారి, మరియు ఇతర సంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని దీక్షను విజయవంతం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి!



- పింఛన్ల పంపిణీలో అక్రమాలకు తావులేకుండా చూడాలి
- కాంగ్రెస్ ఎన్నికల హామీలపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శలు

(వీణవంక జోర్దార్ ప్రతినిధి)సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకోవాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించి పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని సూచించారు.

వీణవంక మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలోని 561 మంది లబ్ధిదారులకు మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్‌లో పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అర్హులైన వారు పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

వృద్ధాప్యం, వితంతుత్వం, దివ్యాంగత్వం కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి పింఛన్లు జీవనాధారంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హుల గడపకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సల్మాన్ రాజ్, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం వద్దు



- ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి
- డ్రగ్స్ అక్రమ రవాణాపై నిఘా పెంచాలి
- సీపీ ఎన్.శ్వేత

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత పోలీసు సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మామునూరు పోలీస్ స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. కేసుల విచారణలో నాణ్యత పాటిస్తూ అనవసర జాప్యం లేకుండా దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పర్వతగిరి సీఐ ఆర్.సంతోష్ కుమార్, మామునూరు ఇన్స్పెక్టర్ ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫామ్ హౌస్‌లో పోలీసుల రేవ్ పార్టీ?



- విధులు మరచి సిబ్బంది నాట్యం
- వైరల్ వీడియోతో ప్రజల్లో చర్చ

బెల్లంపల్లి, జోర్దార్ ప్రతినిధి:నిరంతరం అప్రమత్తతతో విధులు నిర్వర్తించాల్సిన బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు బాధ్యతలు మరిచి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని మద్యం సేవించి డాన్సులు చేయడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు కొందరు మహిళా సిబ్బందితో సహా పక్కనే ఉన్న తాండూరు మండల కత్తెర్ల , మ్యాంగో ఫామ్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. కొందరు పోలీసులు స్టేషన్‌లో విధులకు హాజరై, లంచ్ టైంలో పార్టీకి హాజరై పనిలో పనిగా మద్యం సేవించి, ఆ ఫామ్‌హౌస్‌లో మహిళ సిబ్బందితో రేవ్ డ్యాన్స్ చేస్తూ పార్టీ చేసుకున్న వీడియోలు బెల్లంపల్లి పట్టణంలో మరియు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద దుమారమే రేపింది.

పోలీస్ స్టేషన్ రికార్డుల్లో వారు విధుల్లో ఉన్నట్లుగా తెలుస్తుండగా, ఫామ్‌హౌస్‌లో జరిగిన పుట్టిన రోజు వేడుకకు ఎలా హాజరయ్యారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మగవారి కంటే మేమేమైనా తక్కువ అన్నట్లుగా, మహిళా పోలీస్ సిబ్బంది సైతం వారితో కలిపి స్టెప్పులు వేస్తూ డాన్సులు చేయడం చూసి ప్రజానీకం విస్తు పోతున్నారు.

ప్రజల భద్రతకు బాధ్యత వహించాల్సిన పోలీసుల విపరీత ప్రవర్తనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీసి, పోలీసు వ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



- సన్నధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్
- సర్పంచ్ గెల్లు శ్రీనివాస్

(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని లస్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ అన్నారు.

వీణవంక మండలంలోని లస్మక్కపల్లి గ్రామంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ గ్రేడ్ ధాన్యానికి రూ.2,441 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు.

అదేవిధంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసారపు శ్రీనివాస్, వీఓ అధ్యక్షురాలు దాసారపు రోజా, కార్యదర్శి మ్యాకల సమత, కోశాధికారి కల్వల స్వప్న, సీసీ ఆసంద్, వీఓఏ రజిత, గ్రామ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- పోతిరెడ్డిపల్లి వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

(వీణవంక జోర్దార్ ప్రతినిధి)ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను వీణవంక పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ వాగు వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకుంది.

పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 17వ తేదీ ఉదయం సుమారు 7 గంటల సమయంలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గెల్లు అశోక్ (29) తన ట్రాక్టర్‌లో వాగు నుంచి అక్రమంగా ఇసుకను లోడ్ చేసుకొని విక్రయించేందుకు తరలిస్తుండగా పోలీసులు గుర్తించారు. వెంటనే ఎస్సై ఆవుల తిరుపతి సిబ్బందితో కలిసి ట్రాక్టర్‌ను పట్టుకొని, నిందితుడితో పాటు వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు అశోక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



అక్రమ రవాణాపై కఠిన చర్యలు

ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

సైదాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



- సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్

సైదాపూర్,జోర్దార్ ప్రతినిధి:సైదాపూర్ విశాల సహకార పరపతి సంఘం పరిధిలోని 13 గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి, వెన్నంపల్లి సింగిల్ విండో అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు ప్రారంభించారు. కొబ్బరికాయలు కొట్టి కొనుగోళ్లను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, గ్రేడ్ సి ధాన్యానికి రూ.2,441 మద్దతు ధర చెల్లించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ అందిస్తామని పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు.

దేశంలోని నగరాల్లో భారీగా పెరుగుతున్న వాయు కాలుష్యం

ఊపిరితిత్తులకు హాని కలిగిస్తాయంటున్న వైద్యులు



దీపావళి పండుగ సందర్భంగా కాల్చిన బాణసంచా ప్రభావంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గాలిలోని విషపూరిత కాలుష్య కణాల స్థాయి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన రోజువారీ పరిమితి కంటే 58 రెట్లకు పైగా నమోదైంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో ఒకటైన ఢిల్లీలో దీపావళి పండుగను లక్షలాది మంది బాణసంచా కాల్చి జరుపుకుంటారు. ఇప్పటికే వాహనాల పొగ, పంట వ్యర్థాలను తగలబెట్టడం, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం కారణంగా శీతాకాలంలో నగరాన్ని పొగమంచు కమ్ముకుంటోంది. ఈ పరిస్థితిని బాణసంచా కాల్చడం మరింత తీవ్రతరం చేస్తోంది.

ఊపిరితిత్తులకు హాని కలిగిస్తాయి..

ఈ నెలలో సుప్రీంకోర్టు తక్కువ కాలుష్యాన్ని విడుదల చేసేలా రూపొందించిన పచ్చ బాణసంచాను పరిమితంగా వినియోగించేందుకు అనుమతించింది. అయినప్పటికీ, ఆంక్షలను చాలాచోట్ల పాటించకపోవడంతో దీపావళి రాత్రి నగరమంతా బాణసంచా పేలుళ్లతో మారుమోగింది. బాణసంచా కాల్చడం గరిష్ఠ స్థాయికి చేరుకున్న తర్వాత మండీర్ మార్గ్ ప్రాంతంలో గాలిలోని పీఎం 2.5 సూక్ష్మ కాలుష్య కణాల స్థాయి ప్రతి ఘనపు మీటరుకు 879 మైక్రోగ్రాములకు చేరింది. నగర ప్రభుత్వ పర్యవేక్షణ కేంద్రం నుంచి సేకరించిన వివరాలను ఐక్యూఎయిర్ సంస్థ వెల్లడించింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన రోజువారీ గరిష్ఠ పరిమితి కంటే దాదాపు 59 రెట్లు ఎక్కువ. ఈ సూక్ష్మ కణాలు ఊపిరితిత్తుల్లోకి చేరి ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తాయి.

కాలుష్యం ఏర్పడేందుకు కారణాలు ఇవే..

కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ అధికారులు ఇటీవలి వారాల్లో వాహనాల రాకపోకలు, నిర్మాణ పనులపై పలు ఆంక్షలు అమలు చేస్తున్నారు. మూడు కోట్ల మందికి పైగా నివసించే ఈ నగరంలో శీతాకాలపు వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే పొగ 23 శాతం కారణమవుతోంది. పంట వ్యర్థాలను తగలబెట్టడం సహా జీవ పదార్థాలను కాల్చడం వల్ల 20 శాతం కాలుష్యం ఏర్పడుతోంది. బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలతో సహా పరిశ్రమల వాటా సుమారు తొమ్మిది శాతంగా ఉంది.

అయితే, వాహనాలు, పరిశ్రమలు, విద్యుత్ కేంద్రాలు, జీవ పదార్థాలను కాల్చడం వల్ల విడుదలయ్యే వాయువులు వాతావరణంలో రసాయనిక చర్యలకు లోనై ఏర్పడే ద్వితీయ సూక్ష్మ కణాలే అత్యధికంగా 27 శాతం కాలుష్యానికి కారణమవుతున్నాయి.

38 లక్షల మరణాలకు కారణం..

వాయు కాలుష్యం ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో 2024లో ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ పరిశోధనా పత్రికలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. 2009 నుంచి 2019 మధ్య కాలంలో భారత్‌లో సంభవించిన 38 లక్షల మరణాలకు వాయు కాలుష్యం సంబంధం ఉన్నట్లు ఈ అధ్యయనం అంచనా వేసింది.

దీపావళి సమయంలో బాణసంచా వినియోగం ఇప్పటికే తీవ్రంగా ఉన్న కాలుష్యాన్ని మరింత పెంచుతుండడంతో, ప్రజా రోగ్య పరిరక్షణకు కాలుష్య నియంత్రణ చర్యలు కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందిస్తాం



- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీల అమలుతో పాటు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు.

వికారాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు రూ.1,000 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రైతులకు రుణమాఫీ,మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీ నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

క్లబ్ సెక్రటరీగా విజయం సాధించిన మల్లారెడ్డికి సన్మానం




హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ క్లబ్ ఎన్నికల్లో సెక్రటరీగా విజయం సాధించిన కటుకూరి మల్లారెడ్డిని మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ సమయంలోనే హుజూరాబాద్ క్లబ్‌ను అభివృద్ధి చేసిన ఘనత కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన ఆకాంక్షలకు అనుగుణంగా క్లబ్‌ను మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నూతన కార్యవర్గంపై ఉందన్నారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన కుమారుడు, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు కేక్ తిని పించారు

కార్తికంలో ఉపవాసం, చన్నీళ్ల స్నానం అవసరమా? - "పరాశర స్మృతి" ఏం చెప్తోందంటే!



కార్తిక మాసంలో చన్నీటి స్నానం సహా కఠిన ఉపవాస నియమాలు పాటిస్తుంటారు. ఇలాంటి నియమాలు ఆరోగ్య రీత్యా అందరికీ సరికావంటున్నారు పండితులు. అంతే కాదు! హిందూ ధర్మం మానవతా దృక్పథానికి, ఆరోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్తున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పుడు శరీరాన్ని కష్టపెట్టుకోవడం ధర్మం కాదని, ప్రత్యామ్నాయాల ద్వారా మానసిక ప్రశాంతతను, ఆచార నిష్టను కాపాడుకోవచ్చని గ్రంథాలు నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు.

గుండె జబ్బులు, మధుమేహం, అధిక రక్తపోటు బాధితులు అతి చల్లని నీటితో తలస్నానం చేయడం, కఠినమైన ఉపవాసాలు ఉండటం ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలను తీసుకొస్తుంది. ఏ ఒక్కరూ అనారోగ్యంతో బాధపడుతూ కఠినమైన ఆచారాలను పాటించాల్సిన అవసరం లేదని, ఆరోగ్యం క్షీణించినప్పుడు శరీర తత్వానికి తగిన ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించవచ్చని మన ధర్మశాస్త్రాలు (పరాశర స్మృతి, ధర్మసింధు) స్పష్టం చేశాయి.

చల్లని నీటి తలస్నానం – ఆరోగ్య ప్రమాదాలు

అతి చల్లని నీటిని ఒక్కసారిగా తలపై పోసుకోవడం వల్ల శరీరంలో 'కోల్డ్ షాక్ రెస్పాన్స్' కలుగుతుంది. చల్లని నీరు తగలగానే శరీర ఉష్ణోగ్రతను కాపాడుకోవడానికి రక్తనాళాలు ఒక్కసారిగా కుంచించుకుపోతాయి. దీనివల్ల గుండెకు రక్తాన్ని పంప్ చేయడానికి తీవ్రమైన ఒత్తిడి కలుగుతుంది.

అధిక రక్తపోటు, గుండెపోటు ముప్పున్న వారిలో రక్తపోటు ఆకస్మికంగా పెరిగి, గుండెపోటు లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. తలస్నానానికి గోరువెచ్చని, లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటినే వాడాలని ఆయుర్వేదం చెప్తోంది. అతి చల్లని నీటిని తలపై పోసుకోవడం వల్ల కఫ, వాత దోషాలు ప్రకోపించి నాడీ వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుందని పేర్కొంటున్నారు.

కఠిన ఉపవాసాల వల్ల కలిగే ప్రమాదాలు

ఉపవాసం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకర స్థాయికి పడిపోయే అవకాశం ఉంది. కళ్లు తిరగడం, చెమటలు పట్టడం, స్పృహ కోల్పోవడంతో పాటు కిడ్నీలపై భారానికి దారితీస్తుంది. ఉదయం, రాత్రి వేళల్లో తప్పనిసరిగా వేసుకోవాల్సిన గుండె, బీపీ, షుగర్ మందులను ఖాళీ కడుపుతో వేసుకోవడం లేదా మానేయడం ప్రాణాంతకం కావచ్చు.

మినహాయింపులు, ప్రత్యామ్నాయాలు

మన శాస్త్రాలు శరీరాన్ని దైవ నిలయంగా భావిస్తాయి. అందుకే ధర్మాన్ని ఆచరించడానికి ఆరోగ్యకరమైన శరీరమే మొదటి సాధనం అని కాళిదాసు, ధర్మశాస్త్రాలు పేర్కొన్నాయి.

చల్లని నీటి తలస్నానం :

అనారోగ్యం, వృద్ధాప్యంలో ఉన్నవారు గోరువెచ్చని నీటితో స్నానం చేయవచ్చని ధర్మసింధు, నిర్ణయసింధు గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అసలు స్నానమే చేయలేని స్థితిలో ఉంటే ప్రోక్షణ స్నానం చేయాలి. లేదా తడి వస్త్రంతో శరీరాన్ని తుడుచుకోవాలి.

ఆకలికి తట్టుకోలేని రోగులు, వృద్ధులు పాలు, పండ్లు, మజ్జిగ, లేదా తేలికపాటి సాత్వికాహారం తీసుకోవచ్చు. సగ్గుబియ్యం, కొబ్బరి నీళ్లు తీసుకుంటూ ఉపవాస దీక్షను కొనసాగించవచ్చు. ప్రాణరక్షణ కోసం తీసుకునే ఔషధాలు ఉపవాస భంగాన్ని కలిగించవని శాస్త్రాలు చెబుతున్నాయి.

శాస్త్రాలు వివరించిన పంచ స్నానాలు :

మంత్ర స్నానం : శరీరంపై నీటిని నేరుగా పోసుకోలేని స్థితిలో, మంచంపై ఉన్నవారికి లేదా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడేవారికి ఇది వర్తిస్తుంది. కాయక స్నానం / భస్మ స్నానం : స్వచ్ఛమైన గోమయం లేదా యజ్ఞశాలలోని పవిత్ర విభూదిని (భస్మాన్ని) మంత్రపూర్వకంగా శరీరమంతా పూసుకొని, ఆపై పొడి వస్త్రంతో శరీరాన్ని శుభ్రంగా తుడుచుకోవాలి. జల స్నానం : ఆయుర్వేద, ధర్మశాస్త్ర నిబంధనల ప్రకారం రోగగ్రస్తులు వేడి నీటితో స్నానం చేయడం వల్ల కఫ, వాత దోషాలు శాంతించి శరీరం తేలికపడుతుంది. మానసిక స్నానం : పూర్తిగా మంచం పట్టినవారు, కదల్లేని స్థితిలో ఉన్న దీర్ఘకాలిక రోగులు భగవంతుడిని తలచుకుంటూ దివ్యమైన జ్ఞాన గంగలో తన మనసును ముంచెత్తడమే 'మానసిక స్నానం'. గాయత్రీ స్నానం : సంధ్యా సమయాలలో గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ ఆచరించే పద్ధతి. ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధురోగులు భగవంతుడిని తలచుకుంటూ దివ్యమైన జ్ఞాన గంగలో తన మనసును ముంచెత్తడనిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

మీ బెస్ట్ ఫ్రెండ్‌తో "బ్రేకప్" అయ్యిందా? - ఇలా టై చేస్తే ఆ పెయిన్ నుంచి బయటపడొచ్చు!



బ్రేకప్" ఈ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది లవర్స్. కానీ చిన్నప్పటి నుంచి మనతోటి ఉండి, మనకు వెన్నుముకగా నిలిచిన ప్రాణ స్నేహితుడితో విడిపోవడం కూడా బ్రేకప్పే. పరిస్థితులు, అనుమానాలు, అపార్థాలు ఇలా కారణాలు ఏవైనా స్నేహితుల మధ్య దూరం కలిగించే బాధ వర్ణనాతీతం. లవ్? బ్రేకప్? కంటే ఫ్రెండ్స్? మధ్యలో ఏర్పడే బ్రేకప్? చాలా బాధకలిగిస్తుంది. ప్రేమలో విఫలమైతే ఓదార్చడానికి స్నేహితులు ఉంటారు. మరి ఫ్రెండిషిప్?లోనే బ్రేకప్? ఏర్పడితే దాని నుంచి బయటపడటం అంత సులువు కాదు. అయితే కొన్ని చిట్కాలు ఈ బాధ నుంచి విముక్తి కలిగిస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం. రియలైజ్ అవ్వాలి: బ్రేకప్ అయ్యిందని బాధపడుతూ కూర్చుంటే సమస్య తీరదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. స్నేహ బంధం విడిపోవడానికి అసలు కారణమేంటో గుర్తించాలంటున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరూ విడిపోవడానికి తప్పు మీదా లేదంటే మీ ఫ్రెండ్‌దా అనే విషయం ముందుగా తెలుసుకోవాలంటున్నారు. ఆ తర్వాత తప్పు మీవైపు ఉంటే క్షమాపణ కోరి, బంధవి కూడా:సెల్ఫ్ లవ్ ఎలాంటి బాధ నుంచైనా బయటపడేయగలదని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఒంటరిగా ఫీలవకుండా మనకంటూ కాస్త సమయం కేటాయించుకోవడం, నచ్చిన పనులపై దృష్టి పెట్టడం చేయమంటున్నారు. దీని వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు. బ్రేకప్ బాధ నుంచి విముక్తి పొందాలంటే వ్యాయామం ధ్యాన్ని తిరిగి నిలబెట్టుకోవడం మంచిదంటున్నారు. అలాకాకుండా తప్పు తనవైపు ఉండి.. మీ నుంచి విడిపోదామనే కోరుకుంటే మాత్రం బతిమాలాల్సిన పని లేదంటున్నారు నిపుణులు. ఈ విషయాన్ని గ్రహించి మనసుకు . ఫలితంగా బాధను దూరం చేసుకుని సంతోషంగా ఉండొచ్చని చెబుతున్నారు. వాటిని డిలీట్ చేయండి: ఎంత మర్చిపోదామనుకున్నా, ఎంత వద్దనుకున్నా వాళ్లతో గడిపిన జ్ఞాపకాలన్నీ గుర్తుకు రావడం సహజం. ఇలాంటప్పుడు చాలా మంది ఆ జ్ఞాపకాల తాలూకు ఫొటోలు, వీడియోలు చూస్తుంటారు. అయితే దీనివల్ల బాధ రెట్టింపవడం తప్ప మరే ప్రయోజనం లేదంటున్నారు నిపుణులు. అందుకే వాటిని ఇంకా అట్టే పెట్టుకోకుండా డిలీట్? చేయడం వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు. అలాగే మనసుకు బాధ కలిగినప్పుడు ఒంటరిగా ఉండకుండా మీ ఇంట్లో వాళ్లతో బాధను పంచుకోవడం, వాళ్లతో కాస్త సమయం గడపడం వంటివి చేస్తే కుంగిపోకుండా జాగ్రత్తపడచ్చని.. తద్వారా ఆ బాధను త్వరగా మర్చిపోయే అవకాశాలూ ఎక్కువుంటాయని చెబుతున్నారు. ఇవి కూడా:సెల్ఫ్ లవ్ ఎలాంటి బాధ నుంచైనా బయటపడేయగలదని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఒంటరిగా ఫీలవకుండా మనకంటూ కాస్త సమయం కేటాయించుకోవడం, నచ్చిన పనులపై దృష్టి పెట్టడం చేయమంటున్నారు. దీని వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు. బ్రేకప్ బాధ నుంచి విముక్తి పొందాలంటే వ్యాయామం చక్కటి ఔషధం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే దీని వల్ల శరీరంలో ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలై మానసిక ప్రశాంతతను అందిస్తాయని చెబుతున్నారు.

ఫ్రెండ్‌షిప్‌లో ఒక్కసారి విడిపోయినంతనుకోవడం పొరపాటు అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో గత స్నేహంలో మీ తప్పులేవైనా ఉంటే సరిదిద్దుకొని, మరోసారి అవి రిపీట్? కాకుండా చూసుకోవడం మంచిదంటున్నారు. అలాగే పూర్వపు చేదు అనుభవాల గురించి మీ కొత్త స్నేహితులతో చెప్పడమూ తప్పు కాదని వివరిస్తున్నారు. నిజానికి ఈ పారదర్శకత ఇద్దరి మధ్య స్నేహాన్ని మరింత దగ్గర చేస్తుందని, మీ గురించి వారికి చెప్పకనే చెబుతుందంటున్నారు. చివరగా ఇన్ని చేసినా ఫ్రెండ్‌కి దూరమైన బాధ నుంచి బయటపడలేకపోతున్నా, గత జ్ఞాపకాలు గుర్తొచ్చి మళ్లీ ఒత్తిడిలోకి కూరుకుపోతున్నా, మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం అవసరం అని సూచిస్తున్నారు.


పిక్సెల్ డ్రాప్ రోల్‌అవుట్: ఇప్పుడు పిక్సెల్ 10 పరికరాలలోనూ జెమిని ఇంటెలిజెన్స్!



టెక్ దిగ్గజం గూగుల్ తన పిక్సెల్ (ూఅఇవశ్రీ) వినియోగదారుల కోసం నవంబర్ 2026 'పిక్సెల్ డ్రాప్' (ూఅఇవశ్రీ ణతీశీజూ) ఫీచర్ అప్‌డేట్‌ను రోల్ అవుట్ చేయడం ప్రారంభించింది. ఈ తాజా అప్‌డేట్ ద్వారా అర్హత కలిగిన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌వాచ్‌లకు పలు సరికొత్త ఫీచర్లు అందుబాటులోకి రానున్నాయి.

ముఖ్యంగా ఇంతకుముందు పిక్సెల్ 11 సిరీస్‌కే పరిమితమైన గూగుల్ అధునాతన 'జెమిని ఇంటెలిజెన్స్' ఇప్పుడు ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ 10 పరికరాలలో అందుబాటులోకి వచ్చింది. దీనితో పాటు కాల్ స్క్రీన్ (ఙుశ్రీశ్రీ ూఎతీవవఅ), అలాగే వాయిస్ టైపింగ్ ఫీచర్లను కూడా సంస్థ మరింత మెరుగుపరిచింది. ప్రస్తుతం ఈ సదుపాయం అమెరికా (ఖూ)లోని కొన్ని పిక్సెల్ 11 సిరీస్ డివైజ్‌లలో అందుబాటులో ఉంది. త్వరలోనే దీన్ని పిక్సెల్ వాచ్ 4, పిక్సెల్ వాచ్ 5 మోడళ్లకు కూడా తీసుకురానున్నారు. మరోవైపు, ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌తో పాటు గూగుల్ తన వినియోగదారులకు మరో కీలక ప్రకటన చేసింది. సంస్థ రూపొందించిన మొట్టమొదటి ఐటమ్ ట్రాకర్ 'పిక్సెల్ ట్యాగ్' ఇప్పుడు కొనుగోలుకు అందుబాటులో ఉన్నట్లు అధికారికంగా ధృవీకరించింది. పోగొట్టుకున్న వస్తువులను సులభంగా గుర్తించేందుకు ఈ ట్యాగ్ ఉపయోగపడనుంది. గూగుల్ నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్ కొత్త ఫీచర్ల వివరాలు: గూగుల్ ఈ అప్?డేట్ వివరాలను ఒక బ్లాగ్ పోస్ట్‌లో పంచుకుంది. ఈ అప్‌డేట్‌లఅదనంగా, ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ పరికరాలు జరుగుతున్న సంభాషణలు, వినియోగదారుల యాక్టివిటీల ఆధారంగా ముందస్తు సూచనలు ఇవ్వగలవు. ఉదాహరణకు- గమ్యానికి చేరుకునే అంచనా సమయం చెప్పడం, ఆలస్యం అవుతున్నట్లు అనిపిస్తే తగిన డిన్నర్ ప్రదేశాన్ని సూచించడం వంటివి. నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్‌లో వ్యక్తిగతీకరించిన విడ్జెట్లను రూపొందించుకునే ఆప్షన్‌ను కూడా తీసుకొచ్చారు. ఈ విడ్జెట్లలో నెలవారీ ఖర్చుల ట్రాకర్లు, మీ అభిమాన జట్టు రంగులతో కూడిన స్పోర్ట్స్-థీమ్ విడ్జెట్‌లు, అప్?కమింగ్ ట్రిప్‌ల కోసం కౌంట్‌డౌన్ వంటివి చేర్చవచ్చు. ఈ సదుపాయం ఎంపిక చేసిన మార్కెట్లలో కొన్ని పిక్సెల్ 10, పిక్సెల్ 11 సిరీస్ పరికరాల్లో అందుబాటులో ఉంది. త్వరలోనే దీన్ని పిక్సెల్ వాచ్ 4, పిక్సెల్ వాచ్ 5లకు కూడా తీసుకురావాలని కంపెనీ యోచిస్తోంది. విడ్జెట్లతో పాటు, పిక్సెల్ ఫోన్లలో కమ్యూనికేషన్‌ను మరింత సులభతరం చేసేందుకు గూగుల్ సరికొత్త 'ఏఐ ఆధారిత సంభాషణ సారాంశాల' ఫీచర్‌ను కూడా తీసుకొస్తోంది. ఇది మన సుదీర్ఘమైన చాట్‌ల సారాంశాన్ని క్లుప్తంగా అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ హిందీతో పాటు జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, ట్రెడిషనల్ చైనీస్ భాషల్లో అందుబాటులో ఉంది. రాబోయే అప్‌డేట్‌లో కొన్ని పిక్సెల్ వాచ్ మోడళ్లకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరించనున్నారు. ూని అత్యంత విశేషం ఏంటంటే, పిక్సెల్ 10 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లలో 'జెమిని ఇంటెలిజెన్స్'ను చేర్చడం. ఇది వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా వ్యక్తిగతీకరించిన సూచనలను అందిస్తుంది. అలాగే, ఇందులోని 'రాంబ్లర్' (ఝుఎఎశ్రీవతీ) ఫీచర్‌ను మరింత మెరుగుపరిచారు. మనం మాట్లాడేటప్పుడు వచ్చే "ఉమ్" (బఎ) వంటి అనవసరపు ఊతపదాలను ఇది ఆటోమేటిక్‌గా తొలగించి, మన ఆలోచనలను స్పష్టమైన టెక్స్ట్‌గా మారుస్తుంది. దీనితో పాటు కిరాణా సామాను ఆర్డర్ చేయడం, రైడ్ బుక్ చేయడం వంటి అనేక దశలతో కూడిన పనులను కూడా జెమిని స్వయంగా నిర్వహించగలదు. ప్రస్తుతం ఈ ఫీచర్ భారత్?, జపాన్, యూకే దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. అదనంగా, ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ పరికరాలు జరుగుతున్న సంభాషణలు, వినియోగదారుల యాక్టివిటీల ఆధారంగా ముందస్తు సూచనలు ఇవ్వగలవు. ఉదాహరణకు- గమ్యానికి చేరుకునే అంచనా సమయం చెప్పడం, ఆలస్యం అవుతున్నట్లు అనిపిస్తే తగిన డిన్నర్ ప్రదేశాన్ని సూచించడం వంటివి. నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్‌లో వ్యక్తిగతీకరించిన విడ్జెట్లను రూపొందించుకునే ఆప్షన్‌ను కూడా తీసుకొచ్చారు. ఈ విడ్జెట్లలో నెలవారీ ఖర్చుల ట్రాకర్లు, మీ అభిమాన జట్టు రంగులతో కూడిన స్పోర్ట్స్-థీమ్ విడ్జెట్‌లు, అప్?కమింగ్ ట్రిప్‌ల కోసం కౌంట్‌డౌన్ వంటివి చేర్చవచ్చు. ఈ సదుపాయం ఎంపిక చేసిన మార్కెట్లలో కొన్ని పిక్సెల్ 10, పిక్సెల్ 11 సిరీస్ పరికరాల్లో అందుబాటులో ఉంది. త్వరలోనే దీన్ని పిక్సెల్ వాచ్ 4, పిక్సెల్ వాచ్ 5లకు కూడా తీసుకురావాలని కంపెనీ యోచిస్తోంది. విడ్జెట్లతో పాటు, పిక్సెల్ ఫోన్లలో కమ్యూనికేషన్‌ను మరింత సులభతరం చేసేందుకు గూగుల్ సరికొత్త 'ఏఐ ఆధారిత సంభాషణ సారాంశాల' ఫీచర్‌ను కూడా తీసుకొస్తోంది. ఇది మన సుదీర్ఘమైన చాట్‌ల సారాంశాన్ని క్లుప్తంగా అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ హిందీతో పాటు జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, ట్రెడిషనల్ చైనీస్ భాషల్లో అందుబాటులో ఉంది. రాబోయే అప్‌డేట్‌లో కొన్ని పిక్సెల్ వాచ్ మోడళ్లకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరించనున్నారు.

నవంబర్ 17న గోపాష్టమి- గోవులను ఇలా పూజిస్తే ముక్కోటి దేవతల అనుగ్రహం!



గోపాష్టమి హిందువులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ. ఈ పండుగ కార్తీక మాసంలో శుక్ల పక్ష అష్టమి నాడు, అనగా దీపావళి తర్వాత వచ్చే శుద్ధ అష్టమి రోజు వస్తుంది. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు కూడా ఇదేరోజు గోవులను పూజించాడు కాబట్టి శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ రోజు గోవులను పూజించడం వలన సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. ఈ సందర్భంగా గోపాష్టమి ఎప్పుడు? ఈ రోజు గోపూజ ఎలా చేయాలి? వివరంగా తెలుసుకుందాం.

గోపాష్టమి ఎప్పుడు?

కార్తిక మాసంలో విశిష్టంగా భావించే రోజులలో గోపాష్టమి ఒకటి. తెలుగు పంచాంగం ప్రకారం కార్తిక శుద్ధ అష్టమి అంటే దీపావళి ముగిసిన తరువాత ఎనిమిదో రోజును గోపాష్టమిగా జరుపుకుంటారు. ఈ ఏడాది నవంబర్ 17, మంగళవారం కార్తిక శుద్ధ అష్టమిని గోపాష్టమిగా జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా గోపాష్టమి విశిష్టత గురించి తెలుసుకుందాం.

గోపాష్టమి విశిష్టత

కార్తిక మాసంలో శుద్ధ అష్టమి రోజు గోపాష్టమి పర్వదినం. శ్రీకృష్ణుడు గోవులను పూజించిన శుభదినమిది. ఈ రోజున గోవులను పూజించడం శుభప్రదమని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గోపాష్టమి పర్వదినం జరుపుకోవడం వెనక ఉన్న పురాణ ప్రాశస్త్యాన్ని చూద్దాం.

ఇంద్రుని గర్వభంగం

శ్రీకృష్ణుడు, గోపాలకులు తనను పూజించలేదన్న అక్కసుతో ఇంద్రుడు గోకులంపై ఏడు పగళ్లు, ఏడు రాత్రులు రాళ్ల వర్షాన్ని కురిపిస్తాడు. ఆ సమయంలో శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని తన చిటికెన వేలిపై గొడుగులా పట్టి నందవ్రజంలోని ప్రజలను, గోపాలకులను, గోవులను రక్షిస్తాడు. చివర రోజైన ఏడవ రోజు ఇంద్రునికి గర్వభంగం అవుతుంది. అప్పుడు ఇంద్రుడు శ్రీకృష్ణుని శరణు వేడి, కాపాడమని ప్రార్థిస్తాడు. అప్పుడు శ్రీకృష్ణుడు తనతో కలిసి గోకులంలో గోవులను పూజించడం వలన పాపపరిహారం అవుతుందని చెబుతాడు. ఈ విధంగా కార్తిక శుద్ధ అష్టమి రోజు ఇంద్రుడు, శ్రీకృష్ణుడు, గోపాలకులు గోవులను పూజించి శుభాలు పొందారు కాబట్టి ఆనాటి నుంచి కార్తిక శుద్ధ అష్టమిని గోపాష్టమిగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ సందర్భంగా గోపాష్టమి రోజు గోవులను ఎలా పూజించాలో చూద్దాం.

గోవులను ఇలా పూజించాలి

గోపాష్టమి పర్వదినం రోజు గోవులను శుభ్రంగా కడిగి పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, పూలమాలలతో, చిరు గంటలు, మువ్వలతో చక్కగా అలంకరించాలి. గోవు చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేయాలి. గోవు తోక భాగాన్ని చేతితో స్పృశించి, కళ్లకు అద్దుకోవాలి. 'ఓం సురభ్యై నమః' అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. గోమాతకు గ్రాసం, అరటి పండ్లు, అన్నపు రాశులు నైవేద్యంగా సమర్పించాలి.

ఈ రోజు ప్రత్యేకం

గోపూజ చేయడం హిందూ సంప్రదాయంలో ఒక భాగం. ప్రతి నిత్యం గోవులను పూజించినప్పటికీ ఈ రోజు ప్రత్యేకంగా ఆరాధిస్తారు. గోవు సకల దేవతా స్వరూపం కాబట్టి ఒక్క గోవును పూజిస్తే ముక్కోటి దేవతల అనుగ్రహాన్ని పొందవచ్చునని విశ్వాసం. ఇక ఇదే రోజు తిరుమలలో పుష్పయాగం మహోత్సవాన్ని నిర్వహిస్తారు. అలాగే మథుర, బృందావనంలో ఈ రోజు గోపూజ విశేషంగా జరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు దుర్గాష్టమిగా కూడా జరుపుకుంటారు.

ఫైనల్స్‌పై ఐసీసీ కీలక ప్రకటన..



2035 వరకు తేదీలు ఖరారువరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) అభిమానులకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక సమాచారం అందించింది. 2035 వరకు జరగనున్న ఐదు డబ్ల్యూటీసీ ఫైనల్స్ తేదీలను ప్రకటించింది. 2027 నుంచి 2035 వరకు ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ టైటిల్ పోరు జూన్ నెలలోనే నిర్వహించనున్నారు. నవంబర్ 15న బాలిలో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశాల అనంతరం ఈ వివరాలను వెల్లడించారు. దీంతో రాబోయే తొమ్మిదేళ్లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యంత ఆసక్తికరమైన ఫైనల్ మ్యాచ్‌లు ఎప్పుడు జరుగుతాయో స్పష్టత వచ్చింది.

2027 ఫైనల్ ఓవల్‌లో.. తేదీలు ఇవే

2027 డబ్ల్యూటీసీ ఫైనల్ జూన్ 9 నుంచి 13 వరకు ఇంగ్లండ్‌లోని లండన్ ఓవల్ మైదానంలో జరగనుంది. 2029 ఫైనల్ జూన్ 8 నుంచి 12 వరకు, 2031 ఫైనల్ జూన్ 12 నుంచి 16 వరకు నిర్వహిస్తారు. ఈ రెండు ఫైనల్స్‌కు కూడా ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే 2029, 2031 మ్యాచ్‌లు ఏ మైదానాల్లో జరుగుతాయో ఇంకా ప్రకటించలేదు. 2027 ఫైనల్‌కు మాత్రం ఓవల్ వేదికను ఐసీసీ ఇప్పటికే ఖరారు చేసింది.

2033, 2035 ఫైనల్స్ ఎక్కడంటే?

2033 డబ్ల్యూటీసీ ఫైనల్ జూన్ 9 నుంచి 13 వరకు జరగనుంది. 2035 ఫైనల్ జూన్ 7 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ఈ రెండు ఫైనల్స్‌కు ఆతిథ్యం ఇచ్చే దేశం, వేదికను మాత్రం ఐసీసీ ఇంకా ప్రకటించలేదు. ఇతర దేశాలకు కూడా ఈ ఫైనల్స్ నిర్వహించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరారైన సమాచారం ప్రకారం 2029, 2031 ఫైనల్స్ మాత్రమే ఇంగ్లండ్‌లో జరగనున్నాయి. 2033, 2035 తర్వాత నిర్ణయం తీసుకోనున్నారు.

ఇప్పటివరకు మూడు డబ్ల్యూటీసీ ఫైనల్స్

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను ఐసీసీ 2019లో ప్రారంభించింది. తొలి ఫైనల్ 2021లో భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ విజేతగా నిలిచింది. 2023 ఫైనల్‌లో భారత్‌ను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ గెలుచుకుంది. 2025లో జరిగిన ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పటివరకు జరిగిన మూడు ఫైనల్స్‌లో మూడు వేర్వేరు జట్లు విజేతలుగా నిలిచాయి. తదుపరి ఫైనల్ 2027లో జరగనుంది.

: పీఎఫ్ అకౌంట్ ద్వారా రూ.కోటి సంపాదించవచ్చు.. ఇది నిజంగా సూపర్ న్యూస్.



పీఎఫ్ అకౌంట్లో మీ నగదు పొదుపు చేసుకోవడం ద్వారా రూ.కోటి వరకు సంపాదించుకోవచ్చు. దీర్ఘకాలం పాటు మీ పొదుపును కొనసాగించడం ద్వారా ఎలాంటి రిస్క్ లేకుండా భారీగా ఆదాయం పొందే సౌకర్యం ఉంది. అయితే ఎక్కువకాలం పాటు మీరు నిధులను అలాగే ఉంచుకోవాలి. దాని ద్వారా వచ్చే వడ్డీతో మీ ఆదాయం రెట్టింపు అవుతుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇతర ప్రభుత్వ పథకాలతో పోలిస్తే పీఎఫ్ వడ్డీ రేట్లు ప్రస్తుతం ఎక్కువగా ఉంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతం వద్ద కొనసాగుతుంది. భవిష్యత్తులో వడ్డీని కేంద్రం పెంచితే మరింత ఆదాయం రావొచ్చు. మీరు మధ్యలో నిధులను విత్ డ్రా చేసుకోకుండా సుదీర్ఘకాలం పాటు కొనసాగిస్తే కోటీశ్వరులు అవ్వొచ్చు.ఎన్నేళ్లు పెట్టుబడి పెట్టాలి..?ఈపీఎఫ్‌లో ప్రతీనెలా రూ.10 వేలు పెట్టుబడి పెట్టడం ద్వారా 24 నుంచి 25 ఏళ్లల్లో రూ.కోటి వరకు సంపాదించే మార్గం ఉంది. పీఎఫ్‌కు అదనంగా స్వచ్ఛంధ ప్రావిడెంట్ ఫండ్(వూఖీ) అనేది ఉద్యోగులకు అందుబాటులో ఉంటుంది. పీఎఫ్ కాంట్రిబ్యూషన్లతో సంబంధం లేకుండా ఈ స్కీములో మీరు అదనంగా డబ్బులను పొదుపు చేయవచ్చు. ప్రతీనెలా ఇందులో అదనంగా రూ.6 వేలు పెట్టుబడి పెట్టాలి. మీ బేసిక్ శాలరీ, డీఏలో 100 శాతం వరకు వీపీఎఫ్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. ఇందులోని డబ్బులకు కూడా 8.25 శాతం వడ్డీ లభిస్తుంది. ఈపీఎఫ్ డబ్బులు, ఈ డబ్బులు మొత్తం కలిపితే 25 ఏళ్లకు రూ.కోటికిపైగా పంపాదించుకునే మార్గం ఉంది. అసలు మొత్తం, వడ్డీ, చక్రవడ్డీ మొత్తం కలిపి మీకు కోటికిపైగా ఆదాయం వస్తుంది.ఈ పనులు చేస్తే కుదరదు

అయితే మీరు కెరీర్‌లో గ్యాప్ తీసుకోవడం, ఉద్యోగం మానేయడం వల్ల ఈపీఎఫ్, వీపీఎఫ్ ద్వారా రూ.కోటి సంపాదించుకోవడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని ముందుగా గుర్తుంచుకోవాలి. మీరు ఉద్యోగంలో గ్యాప్ తీసుకోవడం వల్ల పీఎఫ్, వీపీఎఫ్ ఫండ్ తగ్గుతుంది. దీని వల్ల వడ్డీ, చక్రవడ్డీ ద్వారా వచ్చే ఆదాయం కూడా పడిపోతుంది. కెరీర్‌లో ఎలాంటి గ్యాప్ తీసుకోకుండా ప్రతీ నెలా నిధులు ఇన్వెస్ట్ చేస్తే లాభం ఉంటుంది.వీపీఎఫ్ అంటే ఏంటి..?వీపీఎఫ్ అనేది ఉద్యోగులు స్వచ్ఛంధంగా పొదుపు చేసుకునే ఆప్షన్. ఇందులో ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మాత్రమే ఉంటుంది. యాజమాన్యం నుంచి ఎలాంటి అనేది ఉండదు. ఈ పెట్టుబడులకు ఐదేళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. ఐదేళ్ల పాటు ఇన్వెస్ట్ చేస్తే ట్యాక్స్ మినహాయింపులు, రిటైర్మెంట్ లేదా రాజీమానా చేసినప్పుడు పూర్తిగా నిధులు విత్ డ్రా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇందులోని పెట్టుబడులకు రూ.1.50 లక్షల వరకు పన్ను మినహాయింపులు ఉంటాయి. రూ.2.5 లక్షలకు మించకుండా చేసే కాంట్రిబ్యూషన్లు పన్ను పరిధిలోకి రావు. కాంట్రిబ్యూషన్లు మాత్రమే పన్ను పరిధిలోకి వస్తాయి. పీఎఫ్ ద్వారా అధిక ఆదాయం పొందాలనుంటే బెస్ట్ ఆప్షన్ వీపీఎఫ్‌లో ఇన్వెస్ట్ చేయడమేని చెప్పవచ్చు.

ఐపీఎల్‌లో రూ.40 కోట్ల బ్లాక్‌మెయిల్ కలకలం.. ఆటగాళ్ల డిమాండ్లతో యజమానులకు టెన్షన్



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ఇంకా సమయం ఉండగానే ఆటగాళ్ల ధరలపై ఆసక్తికర చర్చ మొదలైంది. వచ్చే ఏడాది జరగనున్న మెగా వేలానికి ముందు కొందరు స్టార్ ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు క్రిక్‌బజ్ నివేదిక వెల్లడించింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి పూర్తయింది. రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్ జట్ల మార్పు కూడా అధికారికంగా జరిగింది. హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై మాత్రం ఇంకా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

రిటెన్షన్ కోసం రూ.40 కోట్లు

క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. కొందరు అగ్రశ్రేణి ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు సమాచారం. వేలంలోకి వస్తే భారీ ధర పలికే అవకాశం ఉందని భావిస్తున్న ఆటగాళ్లు ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్ చేసిన ఆటగాళ్ల పేర్లను నివేదిక వెల్లడించలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక ఆటగాడి కోసం వేలంలో చెల్లించిన అత్యధిక ధర రూ.27 కోట్లు. 2025 వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఈ మొత్తానికి కొనుగోలు చేసింది. ఇప్పుడు రూ.40 కోట్ల రిటెన్షన్ డిమాండ్ నిజమైతే ఐపీఎల్‌లో ఆటగాళ్ల ధరల చర్చ మరింత వేడెక్కనుంది.

50 కోట్లకు పెరిగే అవకాశం

ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక్కో జట్టుకు ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ.120 కోట్ల పర్స్ అందుబాటులో ఉంది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలానికి ఈ మొత్తాన్ని సుమారు రూ.150 కోట్లకు పెంచే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. 2027 వేలం ప్రస్తుత వేలం చక్రంలో చివరి మినీ వేలం కానుంది. ఇందులో చాలా జట్లకు ఐదు నుంచి ఆరు ఖాళీలు మాత్రమే ఉండే అవకాశం ఉంది. అయితే 2028 సీజన్‌కు ముందు జరిగే మెగా వేలంలో జట్లు తమ ఆటగాళ్ల బృందాన్ని కొత్తగా నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ మెగా వేలం 2027 డిసెంబర్‌లో జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్నారు.

నవంబర్ 17 వరకు రిటెన్షన్ జాబితా గడువు

ఐపీఎల్ 2027 మినీ వేలానికి సంబంధించి ఆటగాళ్లను కొనసాగించే, విడుదల చేసే జాబితాలను సమర్పించేందుకు బీసీసీఐ గడువును రెండు రోజులు పొడిగించింది. తొలుత నవంబర్ 15గా నిర్ణయించిన చివరి తేదీని నవంబర్ 17కు మార్చింది. ఇక ఆటగాళ్ల వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది.

రూ.1 లక్షను రూ.6.5 లక్షలు చేసిన షేర్.. 2026లో ఏకంగా 500 శాతానికిపైగా రాబడి!



: స్టాక్ మార్కెట్‌లో కొన్ని షేర్లు ఇన్వెస్టర్లకు ఊహించని స్థాయిలో లాభాలను అందిస్తుంటాయి. అలాంటి షేర్లలో ఒకటిగా ప్రస్తుతం రాజ్వి లాజిట్రేడ్ లిమిటెడ్ (ఝుయజఱ ూశీస్త్రతీఖ్ఖీఎవ కీూఎ) నిలిచింది. ఈ కంపెనీ షేర్లు 2026లో భారీగా పెరిగి మల్టీబ్యాగర్ స్టాక్‌గా వార్తల్లో నిలిచాయి. ఏడాది ప్రారంభంలో ఈ షేర్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి కొనసాగించిన వారికి కొన్ని నెలల్లోనే ఆ పెట్టుబడి విలువ రూ.6 లక్షలకు పైగా చేరినట్లు నివేదికలు వెల్లడించాయి.

రూ.13 నుంచి రూ.83కు పెరిగిన షేర్ ధర:

2026 ప్రారంభంలో రాజ్వి లాజిట్రేడ్ షేర్ ధర సుమారు రూ.13 స్థాయిలో ఉండేది. నవంబర్ 9, 2026 నాటికి ఈ షేర్ ధర రూ.82.92 నుంచి రూ.83 స్థాయికి చేరింది. ఈ పెరుగుదలతో ఏడాది ప్రారంభం నుంచి సుమారు 535--566 శాతం వరకు రాబడిని అందించినట్లు వేర్వేరు మార్కెట్ నివేదికలు పేర్కొన్నాయి.రూ.1 లక్ష పెట్టుబడి రూ.6.35 లక్షలుగా

ఈ షేర్‌లో ఏడాది ప్రారంభంలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ వద్ద అప్పట్లో సుమారు 7,657 షేర్లు ఉండేవి (రూ.13.06 ధరను పరిగణనలోకి తీసుకుంటే). నవంబర్ 9 నాటి రూ.82.92 ధర ప్రకారం వాటి విలువ సుమారు రూ.6.35 లక్షలకు చేరేది. అంటే పెట్టిన పెట్టుబడిపై సుమారు రూ.5.35 లక్షల లాభం వచ్చినట్లు లెక్క. అయితే ఇది గత ధరల ఆధారంగా వేసిన అంచనా మాత్రమే. బ్రోకరేజ్ ఛార్జీలు, పన్నులు, కొనుగోలు-అమ్మకం ధరల వ్యత్యాసం ఇందులో లెక్కించలేదు.

అసలు ఏం చేస్తుంది ఈ కంపెనీ?

రాజ్వి లాజిట్రేడ్ ఒక లిస్టెడ్ లాజిస్టిక్స్ కంపెనీ. రవాణా, షిప్పింగ్, కార్గో హ్యాండ్లింగ్, వేర్‌హౌసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, ఆఫ్‌షోర్ లాజిస్టిక్స్ వంటి సేవలతో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. గుజరాత్‌లోని గాంధీధామ్ కేంద్రంగా కంపెనీకి కార్యకలాపాలు ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

కంపెనీ ఆర్థిక ఫలితాల్లోనూ వృద్ధి

2026 సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 36 శాతం పెరిగినట్లు. నికర లాభం రూ.13.26 లక్షల నుంచి రూ.53.91 లక్షలకు చేరినట్లు నివేదికలు చెబుతున్నాయి. అలాగే కంపెనీ అప్పులు లేదా బాధ్యతలు మార్చి నెలలోని రూ.15.69 కోట్ల నుంచి సెప్టెంబర్ చివరి నాటికి రూ.9.50 కోట్లకు తగ్గినట్లు తెలిపింది.

ఐదుగురికి షాక్ తప్పదా? రిలీజ్ చేసే యోచనలో ఫ్రాంచైజీలు



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ముందు ఫ్రాంచైజీలు తమ జట్లలో కీలక మార్పులు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. నవంబర్ 17న పది జట్లు తమ రిటెన్షన్, రిలీజ్ జాబితాలను వెల్లడించనున్నాయి. ఇప్పటికే హార్దిక్ పాండ్యా, రిషభ్ పంత్ వంటి స్టార్ ఆటగాళ్లు ట్రేడ్ల ద్వారా జట్లు మారారు. ఇప్పుడు భారీ ధరకు కొనుగోలు చేసిన ఆటగాళ్లలో ఎవరిని కొనసాగించాలి? ఎవరిని వదులుకోవాలి? అన్నది ఆసక్తికరంగా మారింది. గత సీజన్ ప్రదర్శన, జట్టు అవసరాలు, వేలంలో అందుబాటులో ఉండే డబ్బును దృష్టిలో పెట్టుకుని కొన్ని ఫ్రాంచైజీలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో రూ.10 కోట్లకు పైగా ధర ఉన్న ఐదుగురు ఆటగాళ్ల పేర్లు చర్చకు వస్తున్నాయి.

1. కామెరూన్ గ్రీన్ -- కోల్‌కతా నైట్‌రైడర్స్

2026 వేలంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కామెరూన్ గ్రీన్‌ను రూ.25.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అతడిపై జట్టు చాలా ఆశలు పెట్టుకుంది. అయితే గత సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన గ్రీన్ 322 పరుగులు చేయడంతో పాటు 7 వికెట్లు తీశాడు. ఈ గణాంకాలు చెడ్డవి కాకపోయినా, అతడి కోసం వెచ్చించిన భారీ మొత్తానికి తగ్గ ప్రదర్శన చేశాడా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మినీ వేలానికి ముందు పర్స్‌లో ఎక్కువ డబ్బు ఉంచుకోవాలనుకుంటే కోల్‌కతా అతడిని విడుదల చేసే అవకాశాన్ని పరిశీలించవచ్చనే అంచనాలు ఉన్నాయి.

2. ట్రెంట్ బౌల్ట్ -- ముంబై ఇండియన్స్

న్యూజిలాండ్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ ముంబై ఇండియన్స్‌కు కీలక బౌలర్. అతడి కోసం ఫ్రాంచైజీ రూ.12.50 కోట్లు ఖర్చు చేసింది. అయితే 2026 సీజన్‌లో బౌల్ట్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌ల్లో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. అతడి బౌలింగ్ ఎకానమీ కూడా 11.63గా నమోదైంది. గతంలో కొత్త బంతితో ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టిన బౌల్ట్ నుంచి ఈసారి ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ముంబై యాజమాన్యం అతడి కొనసాగింపుపై ఆలోచించే అవకాశం ఉందని అంచనా.

3. ప్రశాంత్ వీర్ -- చెన్నై సూపర్ కింగ్స్

యువ ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్‌ను చెన్నై సూపర్ కింగ్స్ 2026 వేలంలో రూ.14.20 కోట్లకు కొనుగోలు చేసింది. రవీంద్ర జడేజా స్థానంలో ఆశలు పెట్టుకుంది. అయితే గత సీజన్‌లో రాలేదు. బ్యాటింగ్‌లోనూ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 90 పరుగులే చేశాడు. భారీ ధరకు తీసుకున్న ఆటగాడి నుంచి మరింత మెరుగైన ప్రదర్శన ఆశించిన చెన్నై.. మినీ వేలానికి ముందు అతడి విషయంలో మరోసారి ఆలోచించవచ్చనే ప్రచారం జరుగుతోంది.

4. మార్కస్ స్టొయినిస్ -- పంజాబ్ కింగ్స్

ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మార్కస్ స్టొయినిస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.11 కోట్లకు తీసుకుంది. అయితే 2027 సీజన్‌కు ముందు హార్దిక్ పాండ్యా పంజాబ్ జట్టులోకి రావడంతో ఆల్‌రౌండర్ల ఎంపికపై చర్చ మొదలైంది. ఇప్పటికే మార్కో జాన్సెన్ వంటి ఆటగాడు జట్టులో ఉండటంతో విదేశీ ఆల్‌రౌండర్లందరికీ తుది జట్టులో చోటు కల్పించడం కష్టమవుతుంది. ఈ పరిస్థితుల్లో స్టొయినిస్‌ను కొనసాగించాలా? లేక అతడి స్థానంలో మరో ఆటగాడిని తీసుకోవాలా? అన్నది పంజాబ్ యాజమాన్యం ముందున్న ప్రశ్న. అందుకే అతడి పేరు సంభావ్య విడుదల జాబితాలో వినిపిస్తోంది.

5. జితేశ్ శర్మ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.11 కోట్లకు కొనసాగిస్తోంది. అయితే గత రెండు సీజన్లలో అతడి నుంచి ఆశించిన స్థాయిలో పరుగులు రాలేదనే అభిప్రాయం ఉంది. 31 మ్యాచ్‌ల్లో 377 పరుగులు మాత్రమే చేయడంతో అతడి బ్యాటింగ్‌పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జట్టులో వికెట్ కీపర్ బ్యాటర్ స్థానం కీలకం కావడంతో ఆర్సీబీ ఈసారి కొత్త ఎంపికల వైపు చూస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే జితేశ్‌ను విడుదల చేస్తారనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం లేదు

డీమార్ట్‌లో ఇలా చేస్తే తక్కువ ధరకే సరుకులు.. ఈ టాప్ సీక్రెట్ చాలామందికి తెలియదు..



సామాన్యుడి షాపింగ్‌కు వన్ అండ్ ఓన్లీ డెస్టినేషన్ డీమార్ట్. అతి తక్కువ ధరకే ఇంట్లోకి కావాల్సిన వస్తువులన్నీ తెచ్చుకునేందుకు ఇక్కడికి సామాన్య ప్రజలు వెళ్తుంటారు. ఒకేసారి నెలకు సరిపోయేంత కిరాణా సరుకులన్నీ తెచ్చేసుకుంటారు. దీని వల్ల ప్రతీసారి షాప్‌కు వెళ్లాల్సిన పని ఉండదు. ఇంట్లోనే అన్నీ అందుబాటులో ఉండటం వల్ల పని సులువవుతుంది. డీమార్ట్ షాపింగ్ చేసేటప్పుడు కొన్ని స్మార్ట్ టిప్స్ పాటించడం వల్ల మీ బిల్లు మరింత తగ్గించుకోవచ్చు. ఆఫర్ల మోజులో పడకుండా నిజంగా తక్కువ ధరకే వచ్చే వస్తువులు, సరైన పరిమాణంలో కొనుగోలు చేయడం వల్ల భారీగా డబ్బులు ఆదా చేసుకోవచ్చు.ఈ స్మార్ట్ టిప్స్ ఫాలో అవ్వండిడీమార్ట్‌కు వెళ్లినప్పుడు చాలా మంది ఆఫర్లను చూసి తక్కువ ధరకు వస్తున్నాయనే ఉద్దేశంతో అనవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. దీనికి దూరంగా ఉండేందుకు మీరు డీమార్ట్‌కు వెళ్లేముందు మీ ఇంట్లో ఏయే వస్తువులు ఉన్నాయి..? ఏయే సరుకులు కొనాలి? అనే తెలుసుకోవడం ముఖ్యం. అలాగే బియ్యం, పంచదార, గోధుమపిండి, వంటనూనె, ఇతర పప్పు ధాన్యాలు వంటివి ఎంత పరిమాణంలో నిల్వ ఉన్నాయనేది చెక్ చేసుకోండి. ఒక పేపర్‌లో ఇవన్నీ రాసుకుని ఇంకెత కొనాలనేది అంచనా వేసుకోండి. దీని వల్ల అవసరం లేని వ్యక్తులను కొనుగోలు చేసే అవకాశం ఉండకపోవడం వల్ల డబ్బులు ఎక్కువ మిగులుతాయి. పప్పులు, బియ్యం లాంటి బల్క్‌గా కొనుగోలు చేసేటప్పుడు వాటిపై ఉండే ఆఫర్లను చూడండి. పెద్ద ప్యాకేట్లపై ఎక్కువ ఆఫర్ వస్తుందా.. లేదా కిలో, 5 కిలోల లాంటి చిన్న ప్యాకెట్లపై ఎక్కువ ఆఫర్ ఉందా అనేది చెక్ చేసుకుని కొనండి. ఉదాహరణకు కిలో ప్యాకెట్ రూ.100గా ఉండి రెండు కిలోల ప్యాకెట్ రూ180కి లభిస్తున్న వాటిని ఎంచుకోండి.కాంబో ఆఫర్లలో కొంటున్నారా..? టూత్ పేస్ట్, షాంపూలు, సబ్బులు, ఇతర క్లీనింగ్, పర్సనల్ కేర్ వస్తువులపై కాంబో ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఇలాంటి వాటిని కొనేముందు అవి ఇంట్లో అందరికీ ఉపయోపడతాయా.. లేదా అనేది చూడండి. వాటిపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీని కూడా చూడండి. ఇంట్లోకి తరచూ ఉపయోగించే డిష్ వాష్ లిక్విడ్, వాషింగ్ పౌడర్, టాయిలెట్ క్లీనర్ లాంటివి కొనుగోలు చేస్తుంటే.. 100 మిల్లీలీటర్లకు ఎంత ధర పడుతుందనేది లెక్క వేసుకోండి. బిస్కెట్లు, చిప్స్, కూల్ డ్రింక్స్

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



తెల్లవారితే పెళ్లి.. ఆ యంగ్ హీరో సినిమాలో స్పెషల్ సాంగ్ చేశా..

ఒకప్పటి స్టార్ హీరోయిన్‌గా ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించి, ప్రస్తుతం పవర్‌ఫుల్ క్యారెక్టర్ రోల్స్‌తో తన హవాను కొనసాగిస్తున్న సీనియర్ నటి రమ్యకృష్ణ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ముఖ్యంగా 'బాహుబలి' సినిమాలో శివగామి పాత్రలో ఆమె నటన భారతీయ సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. అయితే, తాజాగా ఓ ఇంటర్వ్యూలో రమ్యకృష్ణ తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.సందర్భంగా 'బాహుబలి' సినిమాను తాను మొదట రిజెక్ట్ చేశానని, అలాగే తనకు స్పెషల్ సాంగ్స్ చేయడం చాలా ఇష్టమని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. 'బాహుబలి' అవకాశం వచ్చినప్పటి రోజులను గుర్తుచేసుకుంటూ రమ్యకృష్ణ ఆసక్తికర విషయాలు చెప్పారు. "ఆ సమయంలో నేను సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చి, నిర్మాతగా సీరియల్స్ చేస్తూ ఫుల్ బర్క్ స్టైస్‌లో ఉన్నాను. మా అబ్బాయికి అప్పుడు ఆరేళ్లని అన్నారు. సందర్భంగా 'బాహుబలి' సినిమాను తాను మొదట రిజెక్ట్ చేశానని, అలాగే తనకు స్పెషల్ సాంగ్స్ చేయడం చాలా ఇష్టమని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. 'బాహుబలి' అవకాశం వచ్చినప్పటి రోజులను గుర్తుచేసుకుంటూ రమ్యకృష్ణ ఆసక్తికర విషయాలు చెప్పారు. "ఆ సమయంలో నేను సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చి, నిర్మాతగా సీరియల్స్ చేస్తూ ఫుల్ బర్క్ స్టైస్‌లో ఉన్నాను. మా అబ్బాయికి అప్పుడు ఆరేళ్లని అన్నారు.అలాంటి బిజీ సమయంలో నిర్మాత శోభు యార్లగడ్డ గారు కాల్ చేసి 40 రోజుల డేట్స్ కావాలని అడిగారు. అంత సమయం అడ్జస్ట్ చేయడం కష్టమని నేను వెంటనే నో చెప్పి ఫోన్ పెట్టేశాను. కానీ అది భారీ బడ్జెట్ సినిమా అని నాన్నగారు చెప్పడంతో పాటు, శోభు గారు మళ్లీ కాల్ చేసి ఒక్కసారి కథ వినమని కోరారు. ఆ తర్వాత రాజమౌళి గారు నేరేషన్ ఇచ్చాక నాకు పాత్ర బాగా నచ్చింది. మొదట హీరోయిన్ నుంచి మదర్ రోల్ చేయాలా అని కాస్త ఆలోచించినా, కథ నచ్చడంతో ఒప్పుకున్నాను అని రమ్యకృష్ణ వివరించారు.అలాంటి బిజీ సమయంలో నిర్మాత శోభు యార్లగడ్డ గారు కాల్ చేసి 40 రోజుల డేట్స్ కావాలని అడిగారు. అంత సమయం అడ్జస్ట్ చేయడం కష్టమని నేను వెంటనే నో చెప్పి ఫోన్ పెట్టేశాను. కానీ అది భారీ బడ్జెట్ సినిమా అని నాన్నగారు చెప్పడంతో పాటు, శోభు గారు మళ్లీ కాల్ చేసి ఒక్కసారి కథ వినమని కోరారు. ఆ తర్వాత రాజమౌళి గారు నేరేషన్ ఇచ్చాక నాకు పాత్ర బాగా నచ్చింది. మొదట హీరోయిన్ నుంచి మదర్ రోల్ చేయాలా అని కాస్త ఆలోచించినా, కథ నచ్చడంతో ఒప్పుకున్నాను అని రమ్యకృష్ణ వివరించారు.



తేజా సజ్జా కాబోయే భార్య ఎవరో తెలుసా.

బాలనటుడిగా సినీ ప్రయాణాన్ని ప్రారంభించి.. ఇప్పుడు పాన్ ఇండియా హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు తేజా సజ్జా. 'హనుమాన్' సినిమాతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరువైన ఈ యంగ్ హీరో.. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. సినిమాలతో పాటు బుల్లితెరపై రియాలిటీ షో హోస్ట్‌గా కూడా తనదైన శైలిలో అలరిస్తున్నాడు. అయితే తాజాగా తేజా సజ్జా తన జీవితంలో మరో కీలక అడుగు వేశాడు. నిశ్చితార్థం చేసుకుని అభిమానులకు స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో సోమవారం కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక ఘనంగా జరిగినట్లు తెలుస్తోంది. ఈ శుభకార్యానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం తేజా సజ్జా ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన కాబోయే భార్య ఎవరు? ఆమె బ్యాక్‌గ్రౌండ్ ఏంటి? పెళ్లి ఎప్పుడు జరగనుంది? అనే విషయాలపై నెటిజన్లు ఆసక్తి చూపిస్తున్నారు.తేజా సజ్జా నిశ్చితార్థం చేసుకున్న అమ్మాయి పేరు మౌర్య. ఆమెకు తెలుగు సినిమా పరిశ్రమతో ఎలాంటి సంబంధం లేదని తెలుస్తుంది. హైదరాబాద్‌కు చెందిన మౌర్య అమెరికాలో పెరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడే తన తండ్రికి చెందిన టెక్ కంపెనీలో పనిచేస్తున్నట్లు సమాచారం. తేజా సజ్జా, మౌర్య పరిచయం ఎలా ఏర్పడింది? వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించిందా? లేక కుటుంబ సభ్యులు చూసి పెళ్లి సంబంధం కుదిర్చారా? అనే విషయాలు ప్రస్తుతం సోషల్ మీడియా హీనెక్ట్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాడు. 'మిరాయ్'తో పాటు 'జాంబీ రెడ్డి' సీక్వెల్‌కు సంబంధించిన వార్తలు ఆసక్తిని పెంచుతున్నాయి. ఇలా ఒకవైపు సినిమాలు, మరోవైపు వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణం.. రెండింటితోనూ తేజా సజ్జా వార్తల్లో నిలుస్తున్నాడు.

ఇండస్ట్రీలో ఆ హీరోనే నా బెస్ట్ ఫ్రెండ్.



తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి మమతా మోహన్‌దాస్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నటిగా, గాయనిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆమె.. తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయినప్పటికీ ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. వ్యక్తిగత జీవితంలో క్యాన్సర్ వంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన మమత.. ఇప్పుడు మళ్లీ సినిమాలతో బిజీగా ఉంటున్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌తో తనకున్న స్నేహం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు.జూనియర్ ఎన్టీఆర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని మమతా మోహన్‌దాస్ తెలిపారు. ఆయనలో ఉండే ఉత్సాహం, సానుకూల దృక్పథం తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. ఎన్టీఆర్‌ను కేవలం స్టార్ హీరోగా మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తిగా చూస్తానని వెల్లడించారు. తన వ్యక్తిగత విషయాలను సైతం ఆయనతో స్వేచ్ఛగా పంచుకోగలనని పేర్కొన్నారు. తమ ఇద్దరి మధ్య స్నేహం బలపడటానికి సంగీతం కూడా ఒక ముఖ్యమైన కారణమని మమత తెలిపారు. ఇద్దరికీ మ్యూజిక్ అంటే ఎంతో ఇష్టమని, ఆ అభిరుచే తమ మధ్య ప్రత్యేకమైన అనుబంధాన్ని ఏర్పరిచిందని చెప్పారు.జూనియర్ ఎన్టీఆర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని మమతా మోహన్‌దాస్ తెలిపారు. ఆయనలో ఉండే ఉత్సాహం, సానుకూల దృక్పథం తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. ఎన్టీఆర్‌ను కేవలం స్టార్ హీరోగా మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తిగా చూస్తానని వెల్లడించారు. తన వ్యక్తిగత విషయాలను సైతం ఆయనతో స్వేచ్ఛగా పంచుకోగలనని పేర్కొన్నారు. తమ ఇద్దరి మధ్య స్నేహం బలపడటానికి సంగీతం కూడా ఒక ముఖ్యమైన కారణమని మమత తెలిపారు. ఇద్దరికీ మ్యూజిక్ అంటే ఎంతో ఇష్టమని, ఆ అభిరుచే తమ మధ్య ప్రత్యేకమైన అనుబంధాన్ని ఏర్పరిచిందని చెప్పారు.ఎన్నేళ్లు గడిచినా తమ మధ్య స్నేహం అలాగే కొనసాగుతోందని వెల్లడించారు. ఇప్పటికీ ఎదురుపడినప్పుడు 'యో! వాట్స్ అప్' అంటూ ఎంతో సరదాగా పలకరించుకుంటామని గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ మమత ఓ ఆసక్తికర సంఘటనను పంచుకున్నారు. తాను అమెరికాలో ఉన్న సమయంలో ఒకరోజు తారక్ నుంచి అనుకోకుండా ఫోన్ కాల్ వచ్చిందని చెప్పారు. ఎందుకు ఫోన్ చేశారని అడిగితే.. ప్రత్యేకంగా ఏమీ లేదని, సరదాగా కాల్ చేశానని ఎన్టీఆర్ చెప్పినట్లు వెల్లడించారు.



హీరో ధనుష్‌కు క్షమాపణలు చెప్పిన రేణూ దేశాయ్.

నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా, కాస్ట్యూమ్ డిజైనర్ గా.. ఇలా సినిమా ఇండస్ట్రీకి సంబంధించి విభిన్న రంగాల్లో సత్తా చాటారు రేణూదేశాయ్. కెరీర్ ప్రారంభంలో బద్రి, జానీ వంటి సినిమాల్లో హీరోయిన్ గా నటించిన ఆమె పెళ్లి, పిల్లల తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమయ్యారు. అయితే ఇప్పుడు పిల్లలు పెద్ద వారు కావడంతో మళ్లీ కెమెరా ముందుకు వచ్చారు. అలా మూడేళ్ల క్రితం సుమారు మూడేళ్ల క్రితం అంటే 2023లో టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీఎంట్రీ ఇచ్చారు నటి రేణుదేశాయ్. రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో హేమలతా లవణం అనే పాత్రలో అనే సామాజిక సంస్కర్త పాత్రలోనటించారు. ఈ మూవీలో రేణూ దేశాయ్ పాత్రకు మంచి పేరు వచ్చింది. దీంతో రేణూ దేశాయ్ నటిగా బిజీ అవుతుందుకున్నారు. మళ్లీ వరుసగా సినిమాలు చేస్తుందనుకున్నారు. అయితే అదేమీ జరగలేదు. అయితే లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ బిగ్ స్క్రీన్ పై కనిపించనున్నారు రేణూ దేశాయ్. ధనుష్ హీరోగా తెరకెక్కిన ఓం చాప్టర్ 1 సినిమాలో ఆమె కీలక పాత్ర పోషిస్తోంది. రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో మలయాళం మెగాస్టార్ మమ్ముట్టి మరో కీలక పాత్ర పోషించారు. అలాగే శ్రీలీల, సాయి పల్లవి కథానాయికలుగా చేశారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సోమవారం (నవంబర్ 16) హైదరాబాద్ వేదికగా ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో ధనుష్, మమ్ముట్టితో సహా చిత్ర బృందమంతా హాజరయ్యారు. అలాగే నటి రేణూ దేశాయ్ తన కూతురు ఆద్యతో కలిసి హాజరైంది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె మొదట హీరో ధనుష్ కు క్షమాపణలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది.'ధనుష్ సర్ నాకు తమిళం సరిగా మాట్లాడటం రాదు.. షూటింగ్ సమయంలో నా తమిళ తప్పులను చాలా ఓపికగా భరించినందుకు మీకు ధన్యవాదాలు అదేవిధంగా కొన్నిసార్లు ఈమె ఎందుకు తమిళం సరిగా మాట్లాడలేక పోతుందని అనిపించి ఉండవచ్చు. అందుకు నన్ను క్షమించండి' అంటూ క్షమాపణలు చెప్పారు. ఇలా తమిళం సరిగా మాట్లాడలేక ఇబ్బంది పెట్టడంతోనే హీరో ధనుష్ కు క్షమాపణలు చెప్పారు రేణూ దేశాయ్. తమిళంలో డైలాగ్స్ చెప్పేటప్పుడు తాను చేసిన పొరపాట్లను ధనుష్ ఎంతో సహనంతో అర్థం చేసుకుని సహకరించారని ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కమల్‌హాసన్ కొత్త సినిమాకు వివాదాల సెగ.. 'సండియర్' పేరుపై రచ్చ!



సండియర్... ఈఒక్క పదం చుట్టూ రాజకీయంగా, సామాజికంగా పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది తమిళనాట. నవంబర్ 7న తన పుట్టినరోజు సందర్భంగా కమల్‌హాసన్ కొత్త సినిమా టైటిల్‌ను ప్రకటించాడు. సండియర్ పేరు వినపడగానే కొన్ని పార్టీలు నొసలు ముడివేశాయి.. మరికొందరు రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్లి అప్పట్లో జరిగిన వివాదాన్ని గుర్తు చేసుకున్నారు. మరికొందరు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు. ఇంకొందరు కమల్‌హాసన్‌పై విమర్శలబాణాలు ఎక్కుపెట్టారు. పాత గాయాలను మళ్లీ కెలికేలా టైటిల్ ఉందంటూ తమిళనాడులోని పుదియ తమిళగం అనే పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. సినిమా పేరు మార్చకపోతే దక్షిణ తమిళనాడులో ఉద్రిక్తతలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది.అంతేకాదు సినిమా టీజర్ కూడా హింసను ప్రేరేపించేలా డిజైన్ చేశారని, ప్రతీకారం రక్తపాతంతోనే తీరుతుంది..అంటూ రెచ్చగొట్టే డైలాగ్స్ ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది కచ్చితంగా సామాజికంగా విద్వేషాలను రెచ్చగొట్టే సినిమానే అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

సండియర్ టైటిల్ వివాదం..ఇప్పుడే కొత్తగా పుట్టింది కాదు. చాలా ఓల్డ్‌ది. 2003లోనే కమల్‌హాసన్ 'సండియర్' పేరుతో సినిమా చేయాలనుకున్నాడు. అప్పట్లోనే పుదియ తమిళగం పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పదం ఆధిపత్య సామాజికవర్గాలను గొప్పగా చూపించడమే కాకుండా, దక్షిణ తమిళనాడులో కత్తుల సంస్కృతిని పెంచే ప్రమాదం ఉందని ఆరోపించింది. ఈవివాదంతో అప్పట్లో సండియర్ షూటింగ్ ఆగిపోయింది. కమల్‌హాసన్ అప్పటి ముఖ్యమంత్రి జయలలితను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు. టైటిల్ మార్చాలని ప్రభుత్వంవైపు నుంచి కూడా ఒత్తిడి వచ్చింది. చివరకు వెనక్కి తగ్గి సినిమా పేరును విరుమాండి'గా మార్చి రిలీజ్ చేశారు కమల్‌హాసన్. అలా అప్పట్లో ముగిసిన వివాదం.. మళ్లీ ఇప్పుడు అదే టైటిల్‌తో కొత్త సినిమా ప్రకటన రావడంతో మళ్లీ తిరిగి మొదలైంది.

'సండియర్' అంటే మొండితనం, దూకుడు, ఆధిపత్య ధోరణి కలిగిన వ్యక్తి, రౌడీ అనే అర్థాలు వస్తాయి. అయితే దక్షిణ తమిళనాడులో ఈ పదానికి ప్రత్యేకమైన సామాజిక, రాజకీయ నేపథ్యం ఉందని పుదియ తమిళగం పార్టీ చెబుతోంది."2003లో సండియర్ పేరుతోనే కమల్‌హాసన్ సినిమా తీసేందుకు ప్రయత్నించి వెనక్కి తగ్గారు. ఇప్పుడు అదే పేరుతో, చేతిలో కత్తి.. రక్తం కారుతున్న దృశ్యాలతో పాటు.. ప్రతీకారానికి ప్రతీకారమే సమాధానం అంటూ ప్రచార చిత్రాలను విడుదలే చేశారు. ఇది దక్షిణ తమిళనాడులో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉంది. మామూలుగా నటుడిగా సినిమా తీస్తే సరే. ఆయన ఇప్పుడు ఒక ప్రజాప్రతినిధి, ఒక రాజ్యసభ ఎంపీ. అలాంటి వ్యక్తి ఇలాంటి సినిమాలు తీయకూడదు" అని పుదియ తమిళగం పార్టీ బాబు

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224